

TGTEL/26/A2394

# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

ప్రతీ క్షణం.. ప్రజల పక్షం

సంపుటి: 02 | సంచిక: 274 | హైదరాబాద్ | గురువారం | 12-03-2026 | పేజీలు: 09


# దానం, కడియంకు క్లీన్ చిట్

**అనర్హత పిటిషన్లు కొట్టేసిన స్పీకర్**

**వారు పార్టీ మారారు అనేందుకు ఆధారాలు లేవు**

**మొత్తం 10 మంది ఫిరాయింపు ఎమ్మెల్యేలకు దక్కిన ఊరట**

**నేడు సుప్రీంకోర్టులో కీలకమైన విచారణ**



**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**
తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారిన పార్టీ ఫిరాయింపుల వ్యవహారంపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కీలక నిర్ణయం వెలువరించారు. కాంగ్రెస్‌కు చెందిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి పార్టీ మారినట్లు తగిన ఆధారాలు లేవని పేర్కొంటూ వారిపై దాఖలైన అనర్హత పిటిషన్లను స్పీకర్ కొట్టివేశారు. ఈ మేరకు బుధవారం ఆయన తన తీర్పును ప్రకటించారు. దీంతో ఈ ఇద్దరు ..మిగతా 2లో

# రేవంత్ ఫ్లాప్

**రాజకీయ నేతలపై కవిత 'వన్ వర్డ్' కామెంట్స్ వైరల్**

**తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఒక ఫ్లాప్ సీఎం అని విమర్శ**

**చంద్రబాబు పట్టుదల గ్రేట్ అని, జగన్ గట్టి లీడర్ అని ప్రశంస**

**పవన్ కల్యాణ్ ఒక నాన్ సీరియస్ వ్యక్తి అని వ్యాఖ్య**

**తెలంగాణకు కాబోయే సీఎం తానేనన్న కల్వకుంట్ల కవిత**




**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**
తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలుగు రాష్ట్రాల రాజకీయ నేతలపై చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూలో యాంకర్ అడిగిన ప్రశ్నలకు ఆమె ఒకే పదంలో స్పందిస్తూ పలువురు ప్రముఖులపై తన అభిప్రాయాలను వెల్లడించారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు ..మిగతా 2లో

## బీఆర్ఎస్‌లోకి వెళ్లే ప్రసక్తే లేదు..
## కేసీఆర్‌నే నా పార్టీలోకి ఆహ్వానిస్తా

**డాడీ, మోదీ, రేవంత్ రెడ్డిలే తన రాజకీయ ప్రత్యర్థులన్న కవిత**

**కష్టకాలంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా అండగా నిలవలేదని ఆవేదన**

**జైలు జీవితం తనను జగమొండిగా మార్చేసిందన్న జాగృతి అధ్యక్షురాలు**



# నేను బీఆర్ఎస్ ఎమ్మెల్యేనే

**ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నా**

**స్పీకర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నా**

**అనర్హతపై వేసిన పిటిషన్లు చట్టబద్ధం కాదు**

**పార్టీ షోకాజ్ నోటీసులు కూడా ఇవ్వలేదు**

**అసెంబ్లీలోనూ బీఆర్ఎస్‌ను వ్యతిరేకించలేదు**

**ఎమ్మెల్యే కడియం శ్రీహరి కీలక వ్యాఖ్యలు**

**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**
తెలంగాణ అసెంబ్లీలో ఎమ్మెల్యేల అనర్హత అంశంపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చిన తీర్పు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. ముఖ్యంగా బీఆర్ఎస్ నుంచి గెలిచిన కొంతమంది ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లను స్పీకర్ కొట్టివేయడంతో వారికి ఊరట లభించింది. ఈ నేపథ్యంలో స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ..మిగతా 2లో

# గ్యాస్ కొరతపై అపోహలొద్దు



**ప్రజలకు స్పష్టం చేసిన కేంద్రం**

**బుకింగ్ చేసిన రెండున్నర రోజుల్లో డెలివరీ**

**దేశీయ అవసరాల ఉత్పత్తి పెంపు**

**25 శాతం అదనంగా ఎల్పీజీ ఉత్పత్తి**

**హోర్ముజ్ ఉద్రిక్తతల ప్రభావం లేకుండా చర్యలు**

**ప్రత్యామ్నాయ మార్గాల్లో చమురు దిగుమతులు**

**త్వరలో భారత్‌కు రెండు భారీ ఎల్ఎన్జీ కార్గోలు**

**పంపిణీ వ్యవస్థపై కేంద్రం నిరంతర పర్యవేక్షణ**

**గ్యాస్ కొరతపై పుకార్లను నమ్మొద్దని వినియోగదారులకు కేంద్రం సూచన**

**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**
దేశవ్యాప్తంగా వంట గ్యాస్ సిలిండర్ల సరఫరాపై నెలకొన్న అనుమానాలు, ఆందోళనలకు కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. గ్యాస్ కొరత ఉందన్న ప్రచారం మధ్య వినియోగదారులకు ఊరటనిచ్చేలా కేంద్రం కీలక ప్రకటన చేసింది. గ్యాస్ సిలిండర్ బుక్ చేసిన ..మిగతా 3లో

# గల్ఫ్ దేశాల్లో ఉద్రిక్తతలు తెలంగాణ వాసుల పాలిట శాపంగా మారాయి

**యుద్ధ క్షేత్రంలో చిన్నపిల్లలు, సామాన్యులు ప్రాణాలు కోల్పోతున్నారని హరీశ్ ఆవేదన**

**ఈ అశాంతి త్వరగా ముగిసిపోవాలని ఆకాంక్షించిన మాజీ మంత్రి**

**యుద్ధం వల్ల నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయన్న హరీశ్**



**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**
గల్ఫ్ దేశాల్లో కొనసాగుతున్న ఉద్రిక్తతలు ప్రపంచ శాంతికి ముప్పుగా మారడమే కాకుండా, అక్కడున్న భారతీయులు, తెలంగాణ వాసుల పాలిట శాపంగా మారాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. సంగారెడ్డిలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ..మిగతా 2లో

# దానం, కడియంలకు క్లీన్ చిట్ ఇవ్వడంపై కేటీఆర్ ఫైర్

**ఇది ప్రజాస్వామ్యంపై బహిరంగ దాడి అన్న కేటీఆర్**

**కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీగా పోటీ చేసిన వ్యక్తికి క్లీన్ చిట్ ఇచ్చారని మండిపాటు**

**ప్రజాస్వామ్య విలువలు ఎక్కడున్నాయని ప్రశ్న**



**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**
ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ ఇచ్చిన క్లీన్ చిట్ ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో కార్చిచ్చు రాజేసింది. దానం నాగేందర్, కడియం శ్రీహరిలపై దాఖలైన పిటిషన్లను స్పీకర్ కొట్టివేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం ..మిగతా 2లో

# నేను అసలు కాంగ్రెస్ సభ్యత్వమే తీసుకోలేదు

**పార్టీ ఫిరాయింపు వ్యవహారంలో దానంకు క్లీన్ చిట్**

**తాను బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా ఎప్పుడూ పని చేయలేదన్న దానం**

**పార్టీ విప్‌ను కూడా ఉల్లంఘించలేదని వ్యాఖ్య**



**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**
ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ ఇచ్చిన తీర్పు రాజకీయ దుమారం రేపుతున్న వేళ, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ తనపై ..మిగతా 2లో



# వెలుగుమట్ల బాధితులకు ఇళ్ల పట్టాల పంపిణీ

**భూదాన్ భూముల వివాదానికి ముగింపు**

**412 మంది పేదలకు హక్కు పత్రాల పంపిణీ**

**ఖమ్మం కలెక్టరేట్‌లో ప్రత్యేక కార్యక్రమం**

**హాజరైన మంత్రులు తుమ్మల, పొంగులేటి**

**311 మందికి అదే స్థలంలో భూమి, ఇంటి నిర్మాణం**

**101 మంది నిర్వాసితులకు వారి స్థలాల్లో ఇళ్లు**

**పేద కుటుంబాలకు ఊరట కల్పించిన ప్రభుత్వం**

**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**
ఖమ్మం జిల్లా వెలుగుమట్ల ప్రాంతంలో సంవత్సరాలుగా కొనసాగుతున్న భూదాన్ భూముల వివాదానికి చివరికి పరిష్కారం లభించింది. గుడిసెలు కోల్పోయిన పేద కుటుంబాలకు ..మిగతా 3లో

# గ్యాస్ సిలిండర్ పేరుతో సైబర్ మోసాలు

**జాగ్రత్తగా ఉండాలని పోలీసుల హెచ్చరిక**

**ప్రజలకు సీపీ సజ్జనార్ కీలక సూచనలు**

**అనుమానిత లింకులు వాడొద్దని పిలుపు**

**ఆన్‌లైన్‌లో అధికారిక సైట్లలోనే బుకింగ్**

**నకిలీ వెబ్‌సైట్లతో జాగ్రత్తగా ఉండాలన్న సీపీ**

**ప్రజల అవసరాలే లక్ష్యంగా కేటుగాళ్ల దోపిడీ**


**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**
దేశంలో గ్యాస్ సిలిండర్ల సరఫరా గురించి వస్తున్న వార్తల నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్నారని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ హెచ్చరించారు. గ్యాస్ కొరత ఉందనే వార్తలను ఆసరాగా తీసుకుని అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుని కేటుగాళ్లు మోసాలకు దిగుతున్నారని ఆయన తెలిపారు. సోషల్ మీడియా, వాట్సాప్, ఎస్ఎంఎస్‌ల ద్వారా నకిలీ ప్రకటనలు పంపుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని చెప్పారు. ఈ విషయంపై ..మిగతా 3లో



# నేను బీఆర్ఎస్ ఎమ్మెల్యేనే

మొదటిపేజీ తరువాయి

స్పందిస్తూ స్పీకర్ తీర్పును స్వాగతిస్తున్నట్లు తెలిపారు.



స్పీకర్ ఇచ్చిన తీర్పు వాస్తవ పరిస్థితులను ప్రతిబింబిస్తోందని కడియం శ్రీహరి పేర్కొన్నారు. తాను మరియు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పార్టీ మారినట్లు ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టంగా చెప్పడం సంతోషకరమని అన్నారు. తమపై వేసిన అనర్హత పిటిషన్లు చట్టబద్ధం కావని ఈ తీర్పుతో నిర్ధారణ అయ్యిందని చెప్పారు.ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ కొందరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమపై అనవసరంగా పిటిషన్లు వేసారని ఆరోపించారు. చట్టపరంగా అవి సరైనవి కాదని స్పీకర్ తీర్పుతో స్పష్టమైందని అన్నారు. ఇలాంటి ఆరోపణలు చేసే వారు ఇప్పుడు అయినా వాస్తవాన్ని అర్థం చేసుకోవాలని సూచించారు.

పార్టీ ఫిరాయింపుల విషయంలో నిబంధనలు స్పష్టంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఒక ఎమ్మెల్యే పార్టీ మారితే ముందు ఆ పార్టీ షోకాజ్ నోటీసు ఇవ్వాల్సి ఉంటుందని చెప్పారు. కానీ తనకు ఎప్పుడూ అలాంటి నోటీసు ఇవ్వలేదని స్పష్టం చేశారు. తాను పార్టీ మారినట్లయితే బీఆర్ఎస్ పార్టీ అధికారికంగా పిటిషన్ వేయాల్సి ఉండేదని అన్నారు.ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కడియం శ్రీహరి ప్రశ్నించారు. తాను పార్టీ మారినట్లయితే ఎందుకు పార్టీ తరఫున పిటిషన్ వేయలేదని ఆయన నిలదీశారు. పార్టీ నాయకత్వం నుంచి కూడా తనపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని చెప్పారు.

తాను ఇప్పటికీ బీఆర్ఎస్ పార్టీ శాసన సభ్యుడిగానే కొనసాగుతున్నానని కడియం శ్రీహరి స్పష్టం చేశారు. అధికారికంగా కూడా తమ సభ్యత్వంలో ఎలాంటి మార్పు లేదని తెలిపారు. తాము బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నామని ఆయన మరొక్కసారి పేర్కొన్నారు.అయితే పార్టీ అధినాయకత్వంతో మాత్రం కొంత దూరంగా ఉన్నామని ఆయన అన్నారు. వ్యక్తిగత అభిప్రాయ భేదాలు ఉండొచ్చని కానీ పార్టీని విడిచిపెట్టలేదని చెప్పారు. ఇప్పటికీ తమ జీతం నుంచి ప్రతి నెల బీఆర్ఎస్ ఎల్పీకి రూ.5 జమ అవుతోందని ఆయన వెల్లడించారు.

తాను ప్రజల కోసం నిరంతరం పని చేస్తున్నానని కడియం శ్రీహరి తెలిపారు. రాజకీయ ఆరోపణల కంటే ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రజలు ఇచ్చిన బాధ్యతను నెరవేర్చడమే ముఖ్యమని చెప్పారు.ఈ సందర్భంగా గత రాజకీయ పరిణామాలను కూడా కడియం శ్రీహరి ప్రస్తావించారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఇతర పార్టీల నుంచి పలువురు ఎమ్మెల్యేలను తమ పార్టీలోకి చేర్చుకున్నారని గుర్తు చేశారు. ఆ సమయంలో పార్టీ ఫిరాయింపులు ప్రోత్సహించలేదా అని ప్రశ్నించారు.

కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇతర పార్టీలకు చెందిన నాయకులను పార్టీలో చేర్చుకోవడమే కాకుండా వారికి మంత్రి పదవులు కూడా ఇచ్చారని ఆయన అన్నారు. అప్పట్లో అవి తప్పుగా అనిపించలేదా అని ప్రశ్నించారు. ఇప్పుడు మాత్రం అదే విషయంపై విమర్శలు చేయడం తగదని వ్యాఖ్యానించారు.పార్టీ ఫిరాయింపులకు అసలు సూత్రధారులు ఎవరో ప్రజలకు తెలుసని కడియం శ్రీహరి అన్నారు. గతంలో జరిగిన రాజకీయ పరిణామాలను ప్రజలు మర్చిపోలేదని చెప్పారు. రాజకీయ నాయకులు మాట్లాడేటప్పుడు గతాన్ని కూడా గుర్తు పెట్టుకోవాలని సూచించారు.

ఇక ఎమ్మెల్యేల అనర్హత అంశంపై స్పీకర్ తీసుకున్న నిర్ణయం రాష్ట్ర రాజకీయాల్లో పెద్ద చర్చకు దారి తీసింది. బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచిన కొంతమంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారనే ఆరోపణల నేపథ్యంలో ఈ వివాదం ప్రారంభమైంది. ఈ విషయంపై బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు.ఈ పిటిషన్లపై నిర్ణయం తీసుకోవడంలో ఆలస్యం జరుగుతోందని పేర్కొంటూ బీఆర్ఎస్ నాయకులు హైకోర్టును ఆశ్రయించారు. అనంతరం ఈ విషయం సుప్రీంకోర్టు దాకా వెళ్లింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు కూడా ఈ కేసుపై గమనిక తీసుకుంది.

సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ అనర్హత పిటిషన్లపై విచారణ పూర్తి చేసి నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌ను ఆదేశించింది. మార్చి 12వ తేదీలోగా తుది నిర్ణయం ప్రకటించాలని సూచించింది.ఈ ఆదేశాల మేరకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విడతల వారీగా విచారణ చేపట్టారు. మొత్తం పది మంది ఎమ్మెల్యేలపై వచ్చిన ఆరోపణలను పరిశీలించారు. ఇప్పటికే ఎనిమిది మంది ఎమ్మెల్యేలపై వచ్చిన పిటిషన్లను కొట్టివేసి వారికి క్లీన్ చిట్ ఇచ్చారు.

తాజాగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మరియు స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిటిషన్లపై కూడా విచారణ పూర్తి చేశారు. నాలుగు రోజుల క్రితం విచారణ ముగిసిన తర్వాత తీర్పును రిజర్వ్ చేశారు. అనంతరం బుధవారం స్పీకర్ తుది నిర్ణయాన్ని ప్రకటించారు.ఇద్దరు ఎమ్మెల్యేలు పార్టీ మారినట్లు నిరూపించే స్పష్టమైన ఆధారాలు లేవని స్పీకర్ తన తీర్పులో పేర్కొన్నారు. అందువల్ల అనర్హత పిటిషన్లను కొట్టివేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో ఇద్దరు ఎమ్మెల్యేలకు పెద్ద ఊరట లభించింది.

ఈ నిర్ణయంతో బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచిన పది మంది ఎమ్మెల్యేలందరికీ ఉపశమనం లభించినట్లైంది. గత కొంతకాలంగా ఈ అంశం తెలంగాణ రాజకీయాల్లో ఉత్కంఠను రేకెత్తించింది. ఇప్పుడు స్పీకర్ తీర్పుతో ఆ వివాదానికి తాత్కాలిక ముగింపు వచ్చినట్లయింది.అయితే ఈ అంశంపై రాజకీయ వాదోపవాదాలు ఇంకా కొనసాగుతున్నాయి. అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు కొనసాగుతున్నాయి. భవిష్యత్తులో కూడా ఈ అంశం తెలంగాణ రాజకీయాల్లో కీలకంగా ఉండే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# దానం, కడియంకు క్లీన్ చిట్

మొదటిపేజీ తరువాయి

ఎమ్మెల్యేలపై నమోదైన అనర్హత ప్రక్రియకు ముగింపు పలికినట్లైంది.

ఈ అంశంపై గురువారం సుప్రీంకోర్టులో విచారణ జరగనున్న నేపథ్యంలో స్పీకర్ ముందుగానే తన నిర్ణయాన్ని వెల్లడించడం రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది. ఇదే వ్యవహారంలో ఇప్పటివరకు పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొన్న మొత్తం 10 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ క్లీన్ చిట్ ఇచ్చినట్లైంది.

**ఫిరాయింపు ఆరోపణల నేపథ్యంలో వివాదం**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల అనంతరం రాష్ట్ర రాజకీయాల్లో పార్టీ మార్పుల అంశం తీవ్ర చర్చకు దారి తీసింది. ముఖ్యంగా ప్రతిపక్ష పార్టీకి చెందిన కొందరు ఎమ్మెల్యేలు అధికార పార్టీతో సన్నిహితంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు రాజకీయంగా దుమారం రేపాయి.

ఈ నేపథ్యంలో కొందరు ఎమ్మెల్యేలపై ఫిరాయింపు చట్టం కింద చర్యలు తీసుకోవాలని డిమాండ్లు వచ్చాయి. ముఖ్యంగా దానం నాగేందర్, కడియం శ్రీహరి అధికార పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని, సభల్లో కూడా అధికార పార్టీ వైఖరికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ వారి అనర్హత కోరుతూ పిటిషన్లు దాఖలయ్యాయి.

**స్పీకర్ ముందుకు వచ్చిన పిటిషన్లు**

ఈ ఆరోపణల నేపథ్యంలో కొందరు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌ను ఆశ్రయించారు. దానం నాగేందర్, కడియం శ్రీహరి తమ పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరిస్తూ అధికార పార్టీలో చేరారని పేర్కొంటూ వారిపై అనర్హత చర్యలు తీసుకోవాలని కోరుతూ పిటిషన్లు సమర్పించారు.

ఈ పిటిషన్లను స్వీకరించిన స్పీకర్ కార్యాలయం సంబంధిత అంశాలపై సమగ్ర పరిశీలన చేపట్టింది. ఇరు పక్షాల వాదనలు వినిపించుకునే అవకాశం కల్పించింది. ఎమ్మెల్యేల నుంచి కూడా వివరణ కోరింది.

**ఆధారాలు లేవని స్పీకర్ అభిప్రాయం**

పిటిషన్లపై విచారణ అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కీలక నిర్ణయం తీసుకున్నారు. దానం నాగేందర్, కడియం శ్రీహరి అధికార పార్టీలో చేరినట్లు నిర్ధారించే స్పష్టమైన ఆధారాలు లేవని ఆయన తన తీర్పులో పేర్కొన్నారు.

ఫిరాయింపు చట్టం ప్రకారం ఒక ప్రజాప్రతినిధి తన పార్టీని అధికారికంగా వీడి మరో పార్టీలో చేరినట్లు నిర్ధారణ కావాలంటే తగిన ఆధారాలు ఉండాలని స్పీకర్ పేర్కొన్నారు. అయితే ఈ కేసులో అలాంటి ఆధారాలు తమ ముందుకు రాలేదని తెలిపారు. ఈ కారణాల వల్లే ఈ ఇద్దరు ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లను కొట్టివేస్తున్నట్లు స్పష్టం చేశారు.

**సుప్రీంకోర్టు విచారణకు ముందు నిర్ణయం**

ఈ వ్యవహారంపై గురువారం సుప్రీంకోర్టులో విచారణ జరగనున్న విషయం తెలిసిందే. ఫిరాయింపు ఆరోపణలపై స్పీకర్ చర్యలు తీసుకోవాలని కోరుతూ కొన్ని పిటిషన్లు అత్యున్నత న్యాయస్థానంలో కూడా దాఖలయ్యాయి. ఈ నేపథ్యంలోనే స్పీకర్ ముందుగానే నిర్ణయం ప్రకటించినట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. తద్వారా అసెంబ్లీ స్పీకర్ కార్యాలయం తన అధికార పరిధిలో కేసులను పరిశీలించి నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేసినట్లైంది.

ఈ కేసుతో కలిసి ఇప్పటివరకు పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొన్న మొత్తం 10 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ క్లీన్ చిట్ ఇచ్చినట్లు అయింది. గతంలో కూడా ఇలాంటి పిటిషన్లపై విచారణ జరిపిన స్పీకర్ తగిన ఆధారాలు లేవని పేర్కొంటూ పలు కేసులను కొట్టివేశారు. దీంతో



ఫిరాయింపు చట్టం అమలు విషయంలో స్పీకర్ పాత్రపై మరోసారి చర్చ మొదలైంది. ఒకవైపు అధికార పార్టీకి అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటున్నారనే విమర్శలు వస్తుండగా, మరోవైపు చట్టపరమైన ఆధారాల మేరకే నిర్ణయాలు తీసుకుంటున్నామని స్పీకర్ వర్గాలు చెబుతున్నాయి.

**ఫిరాయింపు చట్టం నేపథ్యం**

దేశంలో ప్రజాప్రతినిధుల పార్టీ మార్పులను నిరోధించేందుకు 1985లో ఫిరాయింపు నిరోధక చట్టం అమల్లోకి వచ్చింది. దీనిని పదో షెడ్యూల్‌గా భారత రాజ్యాంగంలో చేర్చారు. ఈ చట్టం ప్రకారం ఒక ఎమ్మెల్యే లేదా ఎంపీ తన పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరిస్తే లేదా అధికారికంగా మరో పార్టీలో చేరితే అతడిని అనర్హుడిగా ప్రకటించే అధికారం స్పీకర్ లేదా చైర్మన్‌కు ఉంటుంది. అయితే ఈ చట్టాన్ని అమలు చేసే విషయంలో తుది నిర్ణయం సంబంధిత సభాధ్యక్షుడిదే కావడంతో చాలా సందర్భాల్లో రాజకీయ వివాదాలు తలెత్తుతున్నాయి. స్పీకర్ తాజా నిర్ణయంపై రాజకీయ వర్గాల్లో విభిన్న స్పందనలు వ్యక్తమవుతున్నాయి. అధికార పార్టీ వర్గాలు ఈ నిర్ణయాన్ని స్వాగతించాయి. చట్టపరమైన ఆధారాలు లేకుండా అనర్హత చర్యలు తీసుకోవడం సరికాదని వారు పేర్కొంటున్నారు.

మరోవైపు ప్రతిపక్షాలు మాత్రం ఈ నిర్ణయాన్ని తీవ్రంగా విమర్శిస్తున్నాయి. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించే విధంగా స్పీకర్ వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నాయి. ఈ అంశాన్ని న్యాయస్థానంలో కూడా ప్రస్తావిస్తామని పేర్కొంటున్నాయి.

**సుప్రీంకోర్టు వైపు దృష్టి**

ఇప్పటికే ఈ వ్యవహారం సుప్రీంకోర్టు దృష్టికి వెళ్లిన నేపథ్యంలో గురువారం జరిగే విచారణపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. స్పీకర్ తీసుకున్న తాజా నిర్ణయాన్ని కోర్టు ఎలా పరిగణలోకి తీసుకుంటుందన్నది కీలకంగా మారింది. మొత్తంగా చూస్తే తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారిన ఫిరాయింపు వివాదానికి స్పీకర్ తాజా నిర్ణయం మరో మలుపు తీసుకొచ్చింది. అయితే ఈ వ్యవహారం పూర్తిగా ముగిసిందా లేక న్యాయస్థానంలో మరో దశకు వెళ్లనుందా అన్నది రాబోయే పరిణామాలపై ఆధారపడి ఉంది.

# రేవంత్ ఫ్లాప్

మొదటిపేజీ తరువాయి

రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతున్నాయి.

ఇంటర్వ్యూలో భాగంగా తెలంగాణ నేతల గురించి కవిత తనదైన శైలిలో స్పందించారు. తన తండ్రి, మాజీ సీఎం కేసీఆర్‌ను "గొప్ప ఉద్యమ నాయకుడు" అని అభివర్ణించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మాత్రం "ఫ్లాప్ సీఎం" అంటూ ఘాటుగా విమర్శించారు. బీజేపీ నేత ఈటెల రాజేందర్‌ను "గట్టి ఫైటర్" అని పేర్కొన్న కవిత, మరో నేత ధర్మపురి అరవింద్‌ను "అబద్ధానికి ప్రతిరూపం" అని వ్యాఖ్యానించారు. బండి సంజయ్ గురించి మాట్లాడుతూ.. "అన్నను గెలవనివ్వరు, ఏమీ చేయనివ్వరు" అంటూ తన అభిప్రాయం చెప్పారు.



ఇదే క్రమంలో ఏపీ రాజకీయ నేతలపైనా కవిత తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు గురించి మాట్లాడుతూ, "ఈ వయసులో అద్భుతమైన పట్టుదలతో మళ్లీ సీఎం అయ్యేవరకూ కొట్లాడారు, గ్రేట్" అని ప్రశంసించారు. మాజీ సీఎం వైఎస్ జగన్‌ను "గట్టి లీడర్" అని, ఆయన తండ్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డిని "గుడ్ లీడర్" అని పేర్కొన్నారు. వైఎస్ షర్మిల ఏపీకి సీఎం కావాలని తాను కోరుకుంటున్నట్లు తెలిపారు. ఇక, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను "నాన్ సీరియస్ పర్సన్" అని, నారా లోకేశ్ ఇంకా నేర్చుకుంటున్నారని అభిప్రాయపడ్డారు.

అన్నింటికన్నా ముఖ్యంగా తన గురించి తాను స్పందిస్తూ "ఫ్యూచర్ సీఎం ఆఫ్ తెలంగాణ" అని కవిత ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ, ఏపీకి చెందిన అధికార, ప్రతిపక్ష నేతలపై ఆమె చేసిన ఈ సూటి వ్యాఖ్యలతో కూడిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# బీఆర్ఎస్‌లోకి వెళ్లే ప్రసక్తే లేదు.. కేసీఆర్‌నే నా పార్టీలోకి ఆహ్వానిస్తా

- బీఆర్ఎస్‌లోకి వెళ్లే ప్రసక్తే లేదు.. కేసీఆర్‌నే నా పార్టీలోకి ఆహ్వానిస్తా
- డాడీ, మోదీ, రేవంత్ రెడ్డిలే తన రాజకీయ ప్రత్యర్థులన్న కవిత
- కష్టకాలంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా అండగా నిలవలేదని ఆవేదన
- జైలు జీవితం తనను జగమొండిగా మార్చేసిందన్న జాగృతి అధ్యక్షురాలు
- వెలుగుమట్ల బాధితులకు న్యాయం జరిగే వరకు దీక్ష కొనసాగిస్తానని స్పష్టీకరణ

హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):

తాను తిరిగి బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లే ప్రసక్తే లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. అవసరమైతే తన తండ్రి కేసీఆర్‌నే తన జాగృతి పార్టీలోకి ఆహ్వానిస్తానని ఆమె వ్యాఖ్యానించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఖమ్మం నుంచి తనను పోలీసులు బలవంతంగా తరలించిన తర్వాత హైదరాబాద్‌లో ఆమె మరోసారి దీక్షకు దిగారు.


ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ తన రాజకీయ పోరాటం డాడీ (కేసీఆర్), మోదీ, రేవంత్ రెడ్డిలతోనే ఉంటుందని తేల్చి చెప్పారు. పార్టీ నిలబడాలంటే ప్రత్యర్థులతో కొట్లాడక తప్పదని వ్యాఖ్యానించారు. లేఖ లీకైనప్పటి నుంచి కేసీఆర్, కేటీఆర్‌లతో తాను మాట్లాడలేదని, కేవలం తల్లితో మాత్రమే ఎమోషనల్‌గా టచ్‌లో ఉన్నానని వెల్లడించారు. 2022లో తనపై కేసు నమోదైనప్పటి నుంచి ఎన్నో ఇబ్బందులు పడ్డానని, ఆ సమయంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా తనకు అండగా నిలవలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

"జైలు జీవితం నన్ను జగమొండిని చేసింది. నా ఈ పరిస్థితికి కారణమైన వారు కచ్చితంగా అనుభవిస్తారు" అని కవిత హెచ్చరించారు. భవిష్యత్తులో తెలంగాణ అస్తిత్వమే మదర్ బోర్డుగా పనిచేసే కొత్త పార్టీ వస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. కేవలం రాజ్యాంగం పట్టుకుని మాట్లాడే రాహుల్ గాంధీ, పేదల సమస్యలపై ఎందుకు స్పందించడం లేదని ఆమె ప్రశ్నించారు.

ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ భూముల బాధితులకు న్యాయం చేయాలంటూ కవిత చేపట్టిన దీక్షను పోలీసులు మంగళవారం తెల్లవారుజామున భగ్నం చేసి ఆమెను హైదరాబాద్‌కు తరలించారు. అయితే బాధితులకు కొత్త ఇళ్లు కట్టించి, ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ వచ్చే వరకు తన నిరాహార దీక్ష ఆపబోనని కవిత స్పష్టం చేశారు. భూముల రేట్లు పెరగడంతో పెద్దలకు కట్టబెట్టేందుకే పేదల ఇళ్లు కూల్చేశారని ఆమె ఆరోపించారు.

# గల్ఫ్ దేశాల్లో ఉద్రిక్తతలు తెలంగాణ వాసుల పాలిట శాపంగా మారాయి

మొదటిపేజీ తరువాయి



యుద్ధ క్షేత్రంలో నిరపరాధులైన చిన్నపిల్లలు, సామాన్య ప్రజలు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని అన్నారు. ఈ అశాంతి త్వరగా ముగిసి అంతటా శాంతి వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు.

ముఖ్యంగా గల్ఫ్ దేశాల్లో జీవనోపాధి పొందుతున్న భారతీయులు, అందునా తెలంగాణ వాసులు ప్రస్తుత పరిస్థితుల్లో అనేక ఇబ్బందులు పడుతున్నారని హరీశ్ రావు గుర్తుచేశారు. యుద్ధం వల్ల నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, దీనివల్ల పేద, మధ్యతరగతి ప్రజల పరిస్థితి దయనీయంగా మారుతోందని పేర్కొన్నారు. కేవలం అంతర్జాతీయ పరిస్థితులే కాకుండా, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా ఆయన ఈ సందర్భంగా విమర్శలు గుప్పించారు.

ముస్లిం సమాజానికి కాంగ్రెస్ ఇచ్చిన హామీలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని హరీశ్‌రావు మండిపడ్డారు. ఇమామ్‌లు, మౌజన్‌లకు అందాల్సిన నెలసరి భత్యాలను ప్రభుత్వం చెల్లించకుండా ఎగ్గొడుతోందని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ముస్లిం పేదలకు రూ. 5 వేల ఆర్థిక సాయం అందించగా, కాంగ్రెస్ దానిని రూ. 10 వేలకు పెంచుతామని చెప్పి ఇప్పుడు మొహం చాటేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సహా పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నేను అసలు కాంగ్రెస్ సభ్యత్వమే తీసుకోలేదు

మొదటిపేజీ తరువాయి

వస్తున్న విమర్శలను తిప్పికొట్టారు. ముఖ్యంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. స్పీకర్ తనకు క్లీన్ చిట్ ఇవ్వడంపై స్పందిస్తూ, తాను ఎక్కడా నిబంధనలను ఉల్లంఘించలేదని స్పష్టం చేశారు.

"ముఖ్యమంత్రి పదవి పోయిందని కేసీఆర్ కంటే కేటీఆరే ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారు. పదవి తమ ఆస్తి అని కొందరు భ్రమ పడుతున్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడాన్ని వారు జీర్ణించుకోలేకపోతున్నారు. ఎంత ప్రయత్నించినా సీఎంను డీమోరలైజ్ చేయడం వారి వల్ల కాదు" అని దానం ఎద్దేవా చేశారు. అసలు నిన్న జరిగిన బీఆర్ఎస్ ఎల్పీ సమావేశానికి తనను ఎందుకు పిలవలేదని ఆయన ప్రశ్నించారు.



తాను కేవలం పార్లమెంట్ సభ్యుడిగా పోటీ చేశానని, ఎక్కడా అధికారికంగా కాంగ్రెస్ సభ్యత్వం తీసుకోలేదని దానం వెల్లడించారు. శాసనసభలో పార్టీ విప్‌ను ఎప్పుడూ ఉల్లంఘించలేదని, పార్టీకి వ్యతిరేకంగా పనిచేయలేదని గుర్తు చేశారు. ఒకవేళ స్పీకర్ తీర్పు తనకు వ్యతిరేకంగా వచ్చినా, యుద్ధ రంగం నుండి వచ్చిన వాడిలా ఉప ఎన్నికల్లో గెలిచి చూపేవాడినని ధీమా వ్యక్తం చేశారు.

తాను సికింద్రాబాద్ ఎంపీగా ఓడిపోవడానికి బీఆర్ఎస్, బీజేపీల అపవిత్ర కలయికే కారణమని ఆయన ఆరోపించారు. ఒకవేళ తాను ఎంపీగా గెలిచి ఉంటే ఈ వివాదమే ఉండేది కాదన్నారు. ఖైరతాబాద్ ప్రజల సైనికుడిగా పనిచేస్తానని, రాబోయే గ్రేటర్ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ ఆశించినట్టే ఫలితాలు ఉంటాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కేవలం వ్యక్తిగత స్వార్థం కోసమే ప్రతిపక్షాలు సీఎంపై బురద చల్లుతున్నాయని మండిపడ్డారు.

# దానం, కడియంలకు క్లీన్ చిట్ ఇవ్వడంపై కేటీఆర్ ఫైర్

మొదటిపేజీ తరువాయి

వ్యక్తం చేశారు.

దీనిని ప్రజాస్వామ్యంపై జరిగిన బహిరంగ దాడిగా కేటీఆర్ అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీ బీఫామ్ మీద ఎంపీగా పోటీ చేసిన వ్యక్తికే క్లీన్ చిట్ ఇవ్వడం అంటే ప్రజల తీర్పును అపహాస్యం చేయడమేనని ఆయన మండిపడ్డారు. అధికారంలో ఉన్నవారికి అనుకూలంగా రాజ్యాంగ వ్యవస్థలను వాడుకుంటున్నారని, ప్రజాస్వామ్య విలువలు ఎక్కడ ఉన్నాయని ఆయన ప్రశ్నించారు. ఇది కేవలం ఒక తీర్పు కాదని, పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించే చర్య అని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని ఆయన హెచ్చరించారు.



# గ్యాస్ కొరతపై అపోహలొద్దు

**మొదటిపేజీ తరువాయి**

గ్యాస్ కొరతపై అపోహలొద్దు
తర్వాత రెండున్నర రోజుల్లోనే వినియోగదారుల వద్దకు చేరేలా చర్యలు తీసుకున్నామని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. గతంలో కొన్ని ప్రాంతాల్లో కనిపించిన ఆలస్యాలను తగ్గించి సరఫరా వ్యవస్థను వేగవంతం చేసినట్లు తెలిపింది.పెట్రోలియం శాఖ అధికారుల ప్రకారం దేశీయ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఎల్పీజీ ఉత్పత్తిని గణనీయంగా పెంచారు. ప్రస్తుతం గ్యాస్ ఉత్పత్తిని సుమారు 25 శాతం వరకు పెంచినట్లు ప్రభుత్వం తెలిపింది. ఈ నిర్ణయంతో దేశంలో గ్యాస్ నిల్వలు పెరిగాయని అధికారులు పేర్కొన్నారు. దీనివల్ల గ్యాస్ సిలిండర్ల పంపిణీ వేగంగా జరుగుతుందని వివరించారు.

దేశంలో గృహ వినియోగదారులకు గ్యాస్ సరఫరా నిరంతరంగా కొనసాగేందుకు చమురు సంస్థలు నిరంతరం పనిచేస్తున్నాయని కేంద్రం తెలిపింది. గృహ వినియోగంతో పాటు పారిశ్రామిక అవసరాలను కూడా దృష్టిలో పెట్టుకుని సరఫరా నిర్వహిస్తున్నామని పేర్కొంది. ఎక్కడా అంతరాయం కలగకుండా పంపిణీ వ్యవస్థను పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించింది.ఇటీవల అంతర్జాతీయ స్థాయిలో ఏర్పడిన పరిస్థితుల కారణంగా గ్యాస్ సరఫరాపై సందేహాలు వ్యక్తమయ్యాయి. ముఖ్యంగా హోర్ముజ్ జలసంధి ప్రాంతంలో ఏర్పడిన ఉద్రిక్తతలు చమురు సరఫరాపై ప్రభావం చూపుతాయనే ప్రచారం జరిగింది. దీంతో దేశంలో గ్యాస్ కొరత ఏర్పడుతుందేమోనన్న భయాలు వినియోగదారుల్లో కనిపించాయి.

అయితే ఈ ప్రచారాలను కేంద్ర ప్రభుత్వం ఖండించింది. హోర్ముజ్ జలసంధి మార్గం మాత్రమే కాకుండా ఇతర సురక్షిత సముద్ర మార్గాల ద్వారా కూడా చమురు దిగుమతులు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. అంతర్జాతీయ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని భారత్ ముందుగానే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకున్నట్లు పేర్కొన్నారు.హోర్ముజ్ జలసంధి మార్గంలో ఎలాంటి సమస్యలు వచ్చినా దేశానికి అవసరమైన చమురు సరఫరా కొనసాగేందుకు ఇతర మార్గాలను వినియోగిస్తున్నామని ప్రభుత్వం తెలిపింది. ఆ మార్గాల ద్వారా కూడా తగినంత పరిమాణంలో చమురు దిగుమతులు జరుగుతున్నాయని గణాంకాలతో వివరించింది.

ప్రస్తుతం దేశంలో ఇంధన భద్రతకు ఎలాంటి ప్రమాదం లేదని కేంద్రం స్పష్టం చేసింది. అంతర్జాతీయంగా కొన్ని సవాళ్లు ఉన్నప్పటికీ వాటిని ఎదుర్కొనే సామర్థ్యం భారత్‌కు ఉందని అధికారులు తెలిపారు. సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి కేంద్రం అనేక చర్యలు చేపడుతోందని చెప్పారు.గ్యాస్ నిల్వలను పెంచే దిశగా కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. త్వరలోనే రెండు భారీ ఎల్ఎన్జీ కార్గోలు భారత తీరానికి చేరుకోనున్నట్లు పెట్రోలియం శాఖ వెల్లడించింది. అవి చేరుకున్న తర్వాత గ్యాస్ లభ్యత మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

ఈ కార్గోలు దేశీయ గ్యాస్ నిల్వలను పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనా వాటిని ఎదుర్కొనేందుకు ముందుగానే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.గ్యాస్ పంపిణీ వ్యవస్థను కూడా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని



కేంద్రం తెలిపింది. వినియోగదారులకు వేగంగా సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొంది. ముఖ్యంగా డీలర్ల స్థాయిలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా కట్టుదిట్టమైన నియంత్రణలు అమలు చేస్తున్నట్లు తెలిపింది.

గ్యాస్ ఏజెన్సీలు కూడా నిబంధనలు కచ్చితంగా పాటించాలని కేంద్రం ఆదేశించింది. వినియోగదారుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని త్వరగా సిలిండర్లు సరఫరా చేయాలని సూచించింది. ఆలస్యం జరిగితే తగిన చర్యలు తీసుకునే అవకాశముందని కూడా హెచ్చరించింది.వినియోగదారులు గ్యాస్ బుకింగ్ చేసిన తర్వాత ఎక్కువ రోజుల పాటు వేచి ఉండాల్సిన పరిస్థితి లేకుండా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. ప్రస్తుతం బుకింగ్ చేసిన రెండున్నర రోజుల్లోనే సిలిండర్ అందేలా వ్యవస్థను మార్చినట్లు వెల్లడించారు.

దేశవ్యాప్తంగా గ్యాస్ సరఫరా పరిస్థితిని కేంద్రం దగ్గర నుంచి పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొంది. అవసరమైన చోట అదనపు నిల్వలను పంపించే ఏర్పాట్లు కూడా చేస్తున్నట్లు తెలిపింది.సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లను నమ్మకూడదని కూడా కేంద్రం సూచించింది. గ్యాస్ కొరత ఉందన్న వార్తలు చాలావరకు ఆధారరహితమని అధికారులు పేర్కొన్నారు. సరైన సమాచారం కోసం అధికారిక వనరులను మాత్రమే విశ్వసించాలని వినియోగదారులను కోరారు.

ప్రస్తుతం దేశంలో గ్యాస్ సరఫరా సజావుగా కొనసాగుతోందని కేంద్ర ప్రభుత్వం మరోసారి స్పష్టం చేసింది. ఎలాంటి అత్యవసర పరిస్థితులు వచ్చినా వాటిని ఎదుర్కొనేందుకు అవసరమైన ఏర్పాట్లు ఇప్పటికే చేశామని తెలిపింది. మొత్తంగా గ్యాస్ కొరతపై వినియోగదారుల్లో నెలకొన్న ఆందోళనలను తొలగించే ప్రయత్నం కేంద్రం చేసింది. సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం హామీ ఇచ్చింది.



## అమ్మ చెరువు కట్ట పరిసరాల్లో మొక్కలు నాటింపు



- **హోటళ్లు, బేకరీల్లో ఆహార నాణ్యత తనిఖీలు.**

**వనపర్తి,మార్చి 11 (ప్రజాక్షేత్రం):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం వనపర్తి పురపాలక సంఘం ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని 12వ వార్డులో ఉన్న అమ్మ చెరువు కట్ట పరిసర ప్రాంతంలో "అమృత మిత్ర - వుమెన్ ఫర్ ట్రీ" కార్యక్రమం కింద మొక్కలు నాటించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్థానిక ప్రజలు, సిబ్బంది కలిసి పలు రకాల మొక్కలను నాటారు. వాటి సంరక్షణపై కూడా అధికారులుచే సూచనలు ఇచ్చారు. పట్టణంలోని పబ్లిక్ టాయిలెట్లను అధికారులు పరిశీలించారు. పరిశుభ్రత, నిర్వహణ పరిస్థితులను పరిశీలించి అవసరమైన మార్పులు చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అలాగే పట్టణంలోని హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలను తనిఖీ చేసి ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలను పరిశీలించారు. వినియోగదారులకు శుభ్రమైన, నాణ్యమైన ఆహారం అందించాలని యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ శ్రీ యాదయ్య, మునిసిపల్ కమిషనర్ శ్రీ వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, కౌన్సిలర్ నక్క రాణి రాజు, సానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉమామహేశ్వర్ రెడ్డి , హెల్త్ అసిస్టెంట్, మెప్మా సిబ్బంది బాలరాజు, సరస్వతి. తదితరులు పాల్గొన్నారు. పట్టణంలో పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకరించాలని అధికారులు పిలుపునిచ్చారు.





## కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో
# అనుమానాస్పద అగ్నిప్రమాదం

- **రెండుగా చీలిన అసోసియేషన్ నేపథ్యంలో ఘటన**
- **ఫర్నీచర్, ముఖ్య రికార్డులు దగ్ధం**
- **సుమారు రూ.8 లక్షల ఆస్తి నష్టం అంచనా**

**కాప్రా,మార్చి 11(ప్రజాక్షేత్రం):**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కాప్రా సర్కిల్ పరిధిలోని సౌత్ కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో అనుమానాస్పద స్థితిలో అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో కార్యాలయంలో ఉన్న ఫర్నీచర్‌తో పాటు పలు ముఖ్యమైన రికార్డులు పూర్తిగా దగ్ధమయ్యాయి. మంటల తీవ్రతతో భవనానికి పగుళ్లు కూడా ఏర్పడ్డాయి. అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు ముందుగా మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. అనంతరం అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజన్‌తో సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.8 లక్షల మేర ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా వేస్తున్నారు. అసోసియేషన్ సభ్యుల వివరాల ప్రకారం, మధ్యాహ్నం సుమారు 12.30 గంటల వరకు కార్యాలయంలోనే ఉన్నామని, అనంతరం ఇంటికి వెళ్లిన తర్వాత ఈ అగ్ని ప్రమాదం జరిగినట్లు తెలిపారు. ఇది విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల కాదని అసోసియేషన్ ప్రతినిధులు అనుమానం వ్యక్తం చేశారు. ఇటీవల అసోసియేషన్‌లో అంతర్గత విభేదాలు తలెత్తి రెండు వర్గాలుగా చీలిన నేపథ్యంలో ఈ ఘటన అనుమానాలకు తావిస్తోంది. ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసి, దీనికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అసోసియేషన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు.






## వెలుగుమట్ల బాధితులకు ఇళ్ల పట్టాల పంపిణీ

**మొదటిపేజీ తరువాయి**

ప్రభుత్వం న్యాయం చేస్తూ వారికి నివాస హక్కు పత్రాలను అందజేసింది. బుధవారం ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో పాటు రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు .ఈ కార్యక్రమంలో మొత్తం 412 మంది అర్హులైన పేదలకు హక్కు పత్రాలు పంపిణీ చేశారు. వీరిలో వెలుగుమట్ల ప్రాంతంలో నివసిస్తున్న 311 మందికి అదే ప్రాంతంలో స్థలంతో పాటు ఇల్లు నిర్మించుకునేలా పత్రాలు ఇచ్చారు. మరో 101 మంది నిర్వాసితులకు వారి స్వస్థలాల్లోనే ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా పత్రాలు అందజేసింది. ఈ నిర్ణయం ద్వారా చాలా కాలంగా ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు ఊరట లభించింది.

కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ వెలుగుమట్లలో పేదలను మోసం చేసిన మాఫియా గుంపులపై తీవ్రంగా స్పందించారు. పేదల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని కొందరు అక్రమంగా డబ్బులు వసూలు చేసినట్లు సమాచారం ఉందని ఆయన అన్నారు. వేల రూపాయలు తీసుకుని సరైన వసతులు కల్పించకుండా పేదలను ఇబ్బందులకు గురిచేసిన ముఠాలపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని పేదలకు న్యాయం చేయడానికి ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుందని ఆయన వివరించారు. పేదల ఆత్మగౌరవాన్ని కాపాడటం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ నిర్ణయం ద్వారా పేద కుటుంబాలు భయభ్రాంతులు లేకుండా సురక్షితంగా జీవించగలవని తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా పేదలకు ఇళ్ల కల్పనలో ప్రభుత్వం పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడుతోందని ఆయన అన్నారు. ఒకేసారి 4.50 లక్షల ఇళ్లను మంజూరు చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. పేదలకు సొంత ఇల్లు కల్పించడం ద్వారా వారి జీవన స్థాయిని మెరుగుపరచడమే లక్ష్యమని చెప్పారు.వెలుగుమట్లలో త్వరలోనే ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రేపే భూమి పూజ కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇళ్ల నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసి ఈ ఏడాది డిసెంబర్ 9 నాటికి లబ్ధిదారులు కొత్త ఇళ్లలోకి ప్రవేశించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని వెల్లడించారు.

ఇళ్ల నిర్మాణం పూర్తయ్యాక బాధిత కుటుంబాలు తమ ఇళ్లలో పాల పొంగించుకుని సంతోషంగా జీవించాలనే ఆశాభావం వ్యక్తం చేశారు. పేదలు ఎటువంటి భయం లేకుండా గౌరవంతో జీవించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని భట్టి విక్రమార్క పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూడా పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వంపై



ఆయన తీవ్ర విమర్శలు చేశారు. పదేళ్ల పాటు అధికారంలో ఉన్నప్పటికీ పేదలకు ఇళ్ల సమస్యను పరిష్కరించడంలో వారు విఫలమయ్యారని అన్నారు.

ఏడున్నరేళ్లుగా వెలుగుమట్లలో నివసిస్తున్న పేద కుటుంబాలకు న్యాయం చేయకుండా నిర్లక్ష్యం చేశారని ఆయన విమర్శించారు. ఇప్పుడు మాత్రం పేదల పట్ల ప్రేమ చూపుతున్నట్లు మాట్లాడటం నాటకం మాత్రమేనని అన్నారు. ప్రజలు నిజాన్ని బాగా అర్థం చేసుకుంటారని పేర్కొన్నారు.ప్రస్తుత ప్రభుత్వం నిజంగా పేదల కోసం పనిచేస్తోందని పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ ప్రాంతంలో నివాస గృహాలతో పాటు అవసరమైన మౌలిక వసతులను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని చెప్పారు. రోడ్లు, తాగునీరు, విద్యుత్ వంటి సదుపాయాలు కల్పించడంతో పాటు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని కూడా పరిశీలిస్తున్నామని తెలిపారు. పేదల నుంచి డబ్బులు దోచుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే వారికి ఉపేక్ష ఉండదని స్పష్టం చేశారు. వెలుగుమట్లలో ఇంకా అర్హులు ఎవరైనా మిగిలి ఉంటే వారిని కూడా గుర్తించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వెలుగుమట్లలో పేదల సమస్యలను ప్రభుత్వం గంభీరంగా పరిగణించిందన్నారు. కొందరు దుర్మార్గులు ఒక ముఠాగా ఏర్పడి పేదల కష్టార్జిత డబ్బులను దోచుకున్నారని ఆయన విమర్శించారు. అలాంటి వారిని సమాజం తిప్పికొట్టాలని ప్రజలను కోరారు.కోర్టు ఆదేశాల ప్రకారం ఈ భూమి ప్రస్తుతం సీసీఎల్ పరిధిలోకి వచ్చిందని ఆయన వివరించారు. అందుకే అర్హులైన పేదలను గుర్తించి ప్రభుత్వమే నేరుగా ఇళ్లు అందజేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.వెలుగుమట్లలో నిర్మించబోయే కాలనీని ఒక మోడల్ కాలనీగా అభివృద్ధి చేస్తామని తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. పేద పిల్లల విద్య కోసం మోడల్ స్కూల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అలాగే కమ్యూనిటీ హాల్, ఇతర సామాజిక సదుపాయాలు కూడా కల్పించనున్నట్లు తెలిపారు.ఈ కాలనీ అభివృద్ధి ద్వారా పేద కుటుంబాల జీవితాల్లో కొత్త ఆశలు నింపాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఆయన అన్నారు. ఇళ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.మాఫియా గుంపుల కార్యకలాపాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి హెచ్చరించారు. ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.

## గ్యాస్ సిలిండర్ పేరుతో సైబర్ మోసాలు

**మొదటిపేజీ తరువాయి**

సజ్జనార్ సోషల్ మీడియా ద్వారా ప్రజలకు కీలక సూచనలు చేశారు. గ్యాస్ సిలిండర్ సరఫరాలో తాత్కాలిక అంతరాయం ఉందనే వార్తలతో ప్రజల్లో కొంత ఆందోళన నెలకొన్న నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు దీనిని అవకాశంగా మార్చుకుంటున్నారని ఆయన అన్నారు. ముఖ్యంగా ఆన్‌లైన్‌లో గ్యాస్ బుకింగ్ కోసం వెతికే వారిని లక్ష్యంగా చేసుకుని మోసగాళ్లు వల వేస్తున్నారని పేర్కొన్నారు.

సోషల్ మీడియాలో గ్యాస్ సిలిండర్ వెంటనే డెలివరీ చేస్తామని చెప్పే నకిలీ ప్రకటనలు ఎక్కువగా కనిపిస్తున్నాయని పోలీసులు తెలిపారు. కొందరు "అత్యవసర గ్యాస్ డెలివరీ", "అదనపు సిలిండర్ అందుబాటులో ఉంది", "వెంటనే బుకింగ్ చేస్తే అదే రోజు సరఫరా" వంటి ఆకర్షణీయమైన మాటలతో ప్రజలను మోసం చేస్తున్నారని చెప్పారు.ఈ ప్రకటనలను నమ్మి చాలామంది ముందుగా డబ్బులు చెల్లిస్తున్నారని అధికారులు చెబుతున్నారు. డబ్బులు చెల్లించిన తరువాత మాత్రం గ్యాస్ సిలిండర్ రావడం లేదు. అంతేకాకుండా ఆ ప్రకటనలను పెట్టిన వ్యక్తులు కూడా కనిపించకుండా పోతున్నారు. దీంతో బాధితులు ఆర్థికంగా నష్టపోతున్నారు.

సజ్జనార్ మాట్లాడుతూ ముఖ్యంగా వాట్సాప్ మరియు ఎస్ఎంఎస్ ద్వారా వచ్చే సందేశాలపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరారు. కొందరు నకిలీ వెబ్‌సైట్ లింకులను పంపించి వాటిలో వివరాలు నమోదు చేయాలని చెప్తున్నారని తెలిపారు. ఈ లింకులను క్లిక్ చేస్తే అవి అసలు గ్యాస్ కంపెనీలకు సంబంధించినవి కాకుండా మోసగాళ్లు తయారు చేసిన నకిలీ వెబ్‌సైట్లు అవుతాయని ఆయన వివరించారు.ఈ నకిలీ వెబ్‌సైట్లలో వ్యక్తిగత వివరాలు నమోదు చేస్తే ప్రమాదం మరింత పెరుగుతుందని పోలీసులు హెచ్చరిస్తున్నారు. అక్కడ పేరు, మొబైల్ నంబర్, బ్యాంక్ వివరాలు వంటి సమాచారం నమోదు చేస్తే అవి నేరగాళ్ల చేతికి వెళ్లే అవకాశం ఉందని చెప్పారు. దీంతో బ్యాంక్ ఖాతాల నుంచి డబ్బులు కూడా మాయం అయ్యే ప్రమాదం ఉందని అధికారులు పేర్కొన్నారు.

గ్యాస్ బుకింగ్ లేదా సిలిండర్ సరఫరా కోసం ఎప్పుడూ అధికారిక మార్గాలను మాత్రమే ఉపయోగించాలని సజ్జనార్ సూచించారు. గ్యాస్ కంపెనీల అధికారిక వెబ్‌సైట్లు లేదా గుర్తింపు పొందిన గ్యాస్ ఏజెన్సీల ద్వారానే బుకింగ్ చేయాలని చెప్పారు. గుర్తుతెలియని వెబ్‌సైట్లు లేదా సోషల్ మీడియా ప్రకటనలను నమ్మకూడదని సూచించారు.ఆన్‌లైన్‌లో చెల్లింపులు చేసే సమయంలో కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. తెలియని వ్యక్తులకు బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటీపీ, యూపీఐ పిన్ వంటి సమాచారం ఎట్టి పరిస్థితుల్లోనూ చెప్పకూడదని హెచ్చరించారు. ఒకసారి ఈ వివరాలు ఇచ్చినట్లయితే మోసగాళ్లు బ్యాంక్ ఖాతాలను ఖాళీ చేసే ప్రమాదం ఉందని అన్నారు.

ఆకర్షణీయమైన ఆఫర్లు చూపించి మోసం చేయడం సైబర్ నేరగాళ్ల సాధారణ పద్ధతి అని



పోలీసులు చెబుతున్నారు. "తక్కువ ధరకు గ్యాస్", "అదనపు సిలిండర్", "త్వరిత డెలివరీ" వంటి మాటలు వినిపిస్తే వాటిని నమ్మకూడదని సూచిస్తున్నారు. ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు తొందరపడి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఎక్కువగా ఉండటంతో మోసగాళ్లు అదే అవకాశాన్ని ఉపయోగించుకుంటున్నారని చెప్పారు.ప్రస్తుతం గ్యాస్ సరఫరా విషయంపై అనేక రకాల వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ పరిస్థితిని సైబర్ నేరగాళ్లు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారని పోలీసులు తెలిపారు. అందుకే ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

ఇలాంటి మోసాలకు ఎవరైనా గురైతే వెంటనే ఫిర్యాదు చేయాలని సజ్జనార్ తెలిపారు. ఆలస్యం చేయకుండా జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1930 కు కాల్ చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా cybercrime.gov.in వెబ్‌సైట్‌లో కూడా ఫిర్యాదు నమోదు చేయవచ్చని చెప్పారు.సైబర్ నేరాల విషయంలో వేగంగా స్పందిస్తే డబ్బులను తిరిగి పొందే అవకాశాలు పెరుగుతాయని అధికారులు చెబుతున్నారు. అందుకే మోసం జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడం చాలా ముఖ్యమని పేర్కొన్నారు.

ప్రస్తుతం సైబర్ నేరాలు రోజురోజుకూ కొత్త రూపాలు దాలుస్తున్నాయని పోలీసులు తెలిపారు. ప్రజలు అవగాహన కలిగి ఉంటేనే ఈ మోసాలను నివారించవచ్చని చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న కొద్దీ మోసాల పద్ధతులు కూడా మారుతున్నాయని అధికారులు పేర్కొన్నారు.అందుకే ప్రజలు ఎప్పుడూ జాగ్రత్తగా ఉండాలని సజ్జనార్ సూచించారు. ముఖ్యంగా సోషల్ మీడియా లేదా మొబైల్ సందేశాల ద్వారా వచ్చే సమాచారం నిజమా కాదా అనే విషయం ముందుగా నిర్ధారించుకోవాలని అన్నారు. అధికారిక వనరుల ద్వారా మాత్రమే సమాచారం తెలుసుకోవాలని సూచించారు.

గ్యాస్ సరఫరా గురించి వస్తున్న వార్తల కారణంగా భయాందోళనలకు గురవ్వకూడదని కూడా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటే సైబర్ మోసాల నుంచి రక్షించుకోవచ్చని తెలిపారు.రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లింకులు లేదా సందేశాలను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మకూడదని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ మరోసారి సూచించారు. ప్రజల్లో అవగాహన పెరిగితేనే సైబర్ నేరాలను అరికట్టడం సాధ్యమవుతుందని ఆయన అన్నారు.



## సోంపల్లి పంచాయతీ సమస్యలకు తక్షణమే పరిష్కారం

- గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకొని తక్షణమే పరిష్కరిస్తున్న ఉప సర్పంచ్

**బూర్గంపాడు మార్చి 11 (ప్రజాక్షేత్రం):**

బూర్గంపాడు మండలం,సోంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీ మరియు బీసీ కాలనీ లో వీధి దీపాలకు కటౌట్లు కాలిపోవడంతో వీధి దీపాలు వచ్చి పోతా ఉండడం వల్ల చాలా ఇబ్బంది అవుతుందని ప్రజలు గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ కి తెలిజేశారు. ఉప సర్పంచ్ పండగ సౌజన్య వీధి దీపాలను పరిశీలించి వెంటనే సోంపల్లి గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకొని వెంటనే స్పందించి వీధి దీపాలకు కటౌట్లు వేయించడం జరిగింది. సోంపల్లి గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ కి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పండగ వెంకటేశ్వర్లు(చెన్నం),కనుకు దుర్గయ్య (ఎలెక్ట్రిసియన్),చారగండ్ల ప్రవీణ్, దనుగూరి వెంకటేశ్వర్లు,పండగ రాజీవ్,బాగి సంపత్ కుమార్, బర్ల ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.



## రైతు సంక్షేమమే ప్రజాప్రభుత్వ లక్ష్యం

- దోమలవాగు నుండి దిగువనున్న పంటపొలాలకు నీరు విడుదల
- రైతుల కళ్ళలో ఆనందం నింపేందుకు ఎమ్మెల్యే పాయం ప్రత్యేక కృషి

**బూర్గంపాడు మార్చి 11(ప్రజాక్షేత్రం):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకే తలమానికమైన సీతారామ ప్రాజెక్టు ద్వారా బూర్గంపాడు మండలం,నకిరిపేట పరిధిలోని దోమలవాగును అనుసంధానం చేస్తూ మినీ రిజర్వాయర్'గా తీర్చిదిద్దేలా ముందడుగువేస్తూ ప్రస్తుతం దోమలవాగు పరిధిలో నెలకొన్న లక్ష్మీపురం సంజీవరెడ్డిపాలెం బూర్గంపాడుమొరంపల్లిబంజరనకిరిపేటగోపాలపురంపోలవరంకొమ్ము నకిరిపేటవేపలగడ్డ పరిధిలోని సుమారు 700_800 ఎకరాలగల వ్యవసాయ భూములు,రైతు కుటుంబాలకు నీరు అందించడమే లక్ష్యంగా దోమలవాగు తూము ద్వారా దిగువకు నీరు విడుదల చేసిన రైతుపక్షపాతి రైతుశ్రేయోభిలాషి పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు.

## పార్టీ కోసం పనిచేసిన వారికి పదవులు..

- ఎమ్మెల్యే మేఘారెడ్డి.

**వనపర్తి, మార్చి 11 (ప్రజాక్షేత్రం):**

పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు తగిన పదవులు కల్పిస్తామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వనపర్తి నియోజకవర్గానికి రెండు నూతన వ్యవసాయ మార్కెట్ యార్డులు, పలు సింగిల్ విండో సంఘాలను మంజూరు చేసిందన్నారు. మండల కమిటీల ఏర్పాటులో భాగంగా బుధవారం రేవల్లి, ఏదులగోపాల్పేట మండలాల్లో జరిగిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన రెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి పాల్గొన్నారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసేందుకు బూత్, గ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని, కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకు పార్టీ, నామినేటెడ్ లేదా స్థానిక సంస్థల పదవుల్లో అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత కరెంట్, రేషన్ బియ్యం, మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం, వడ్డీ లేని రుణాలు వంటి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ఏదుల గ్రామంలో నిర్మించిన రిజర్వాయర్ నుంచి సాగుభూములకు నీరు రాకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. కొత్తగా ఏర్పడిన ఏదుల మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా మండల అధ్యక్ష పదవి కోసం ఆశావాహుల పేర్లు సేకరించగా, త్వరలోనే కమిటీని ప్రకటిస్తామని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజా ప్రతినిధులుగా చేసిన అభివృద్ధి పనులే గుర్తింపునిస్తాయి

- బూర్గంపాడు ప్రింట్ మీడియా ఆధ్వర్యంలో సర్పంచ్, ఉపసర్పంచ్ ల సన్మానం
- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీవో జమలారెడ్డి

**బూర్గంపాడు, మార్చి 11(ప్రజాక్షేత్రం):**

పంచాయతీల్లో ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యలను తెలుసుకుని ఆ పనులను పూర్తిచేసినప్పుడే ప్రజల్లో వారి సేవలు మరింత గుర్తింపునిస్తాయని బూర్గంపాడు ఎంపీడీవో జమలారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన బూర్గంపాడు ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 18 పంచాయతీల సర్పంచ్ లు ఉపసర్పంచ్ లుకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. నూతనంగా సర్పంచ్, ఉపసర్పంచ్ లుగా పదవులు చేపట్టిన వారంతా మూడు నెలల కాలంలో ఆయా పంచాయతీల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో తమవంతు పాత్ర పోషిస్తున్నారన్నారు. పంచాయతీల్లో జరిగిన అభివృద్ధిని సమాజానికి చాటి చెప్పే విషయంలో జర్నలిస్టుల పాత్ర కూడా ఎంతో గొప్పదన్నారు. ప్రజల సమస్యలను నాల్గవ స్తంభంగా ఉన్న జర్నలిస్టులు అధికారుల దృష్టికి తీసుకురావడంలో కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. గ్రామపంచాయతీల అభివృద్ధికి సర్పంచ్లు, ఉపసర్పంచ్లు కృషిచేస్తూ ప్రజాసమస్యలను పరిష్కరించడంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు కృషిచేయా లన్నారు.అనంతరం మండలంలోని ఆయా పంచాయతీల సర్పంచ్, ఉపసర్పంచ్ లు మాట్లాడుతూ పదవులను అలంకరించిన తామంతా పంచాయతీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తూ వారికి అవసరమైన మౌలికసదుపాయాలు అందించేలా చూస్తున్నామని, ప్రభుత్వం నుంచి పంచాయతీలకు వచ్చిన నిధులను గ్రామపంచాయతీల అభివృద్ధికి ఖర్చుచేస్తూ పంచాయతీలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేలా కృషిచేస్తున్నామన్నారు. పంచాయ తీల్లో తాము చేసే అభివృద్ధి కార్యక్రమాలను జర్నలిస్టులు పత్రికల ద్వారా ప్రజలకు మాపు తుండటం ఎంతో అభినందనీయమన్నారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బిజ్జం వెంకట్రామిరెడ్డి, గుద్దేటి ప్రవీణ్ గౌరవ అధ్యక్షులు తోకల మోహన్ రావులతో కలిసి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్ లు గ్రామపంచాయతీల్లో అభివృద్ధి పనులు చేపడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగాలని పేర్కొన్నారు.ప్రజాప్రతినిధులుగా మీరు చేసే మంచి పనులను జర్నలిస్టులుగా ప్రజలకు తెలియచేసే బాధ్యత తమదన్నారు. ముందుగా ఎంపీడీవో జమలారెడ్డికి ప్రెస్ క్లబ్,కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి అనంతరం సర్పంచ్, ఉపసర్పంచ్ లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు,మోరం పల్లి బంజర్,నాగినేనిప్రోలు రెడ్డిపాలెం,లక్ష్మీ పురం మేజర్ పంచాయతీల సర్పంచ్లు మండా నాగరాజు,బానోతు సుభద్ర, బానోతు సరోజ, బాదం వెంకటేశ్వర రెడ్డిలతో పాటు మిగిలిన పంచాయతీల సర్పంచ్లు, ఉపసర్పంచ్లతో పాటు ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు కొండారెడ్డి, కోశాధికారి గోడపర్తి రాంబాబు, ఉపాధ్యక్షుడు మందపాటి వెంకటరెడ్డి, సభ్యులు మారుడి చంద్రశేఖర్ రెడ్డి, జక్కిరెడ్డి మల్లారెడ్డి,పోలిన రామకృష్ణ, అన్వేష్రజు,తేజావత్ గాంధీ, పల్లంటి రమేష్,కందుకూరి శ్రీనివాసచారి,రాము,దుద్దుకూరి మురళి,వీబీ చారి తదితరులు పాల్గొన్నారు.




## వనపర్తి పీజీ కళాశాలకు బాలుర, బాలికల హాస్టళ్లు మంజూరు

- యూజీసీ నిధులతో నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్.
- డాక్టర్ జి చిన్నారెడ్డి.

**వనపర్తి,మార్చి 11 (ప్రజాక్షేత్రం):**





38th EC Meeting, Date:- 16-01-2026, Palamuru University

:2:

**Item No. 38 – 5**

**Palamuru University – Works - Construction of Boys & Girls Hostels Buildings at PG Center, Wanaparthy – Consideration of**

**Resolution:**

Resolved to approve for the construction of separate Boys' and Girls' Hostels at the PG Centre, Wanaparthy, by utilizing the savings accrued due to Less Tender Premium (LTP) against the sanctioned project cost of ₹82.52 crore under the PM-USHA (MERU Component) and any expenditure exceeding the said savings shall be met from the Internal Resources of the University. Further, to entrust the execution of the works to M/s Engineering Projects (India) Limited (EPIL), Hyderabad, a Government of India Enterprise / Telangana State Government Engineering Wing (TGEWIDC).

1) Construction of Hostel for Girls with G+2 covering a plinth 21,500 sq.ft. for 200 students — Rs.911.16 lakhs

2) Construction of Hostel for Boys with G+2 covering a plinth 16,500 sq.ft. for 150 students — Rs.672.48 lakhs

వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పీజీ కళాశాలకు బాలుర, బాలికల హాస్టళ్ల నిర్మాణానికి మంజూరు లభించింది. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి చొరవతో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) నిధుల నుంచి ఈ హాస్టళ్లకు ఆమోదం లభించినట్లు బుధవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి చిన్నారెడ్డి తెలిపారు తెలిపారు. వనపర్తి పట్టణంలో డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి మంత్రి హోదాలో ఉన్న సమయంలోనే ప్రభుత్వ పీజీ కళాశాల మంజూరు చేసి నిర్మాణం చేపట్టారు. అయితే అప్పటి నుంచి పీజీ విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన పచ్చదనం-పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు హాస్టల్ సౌకర్యం లేక ఎదుర్కొంటున్న సమస్యలను చిన్నారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన చిన్నారెడ్డి వెంటనే పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శ్రీనివాస్‌తో చరవాణిలో మాట్లాడి హాస్టళ్ల మంజూరుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన చొరవతో యూజీసీ నిధుల నుంచి పీజీ బాలికల హాస్టల్ నిర్మాణానికి 200 మంది విద్యార్థుల సామర్థ్యంతో రూ.9.11 కోట్లు, పీజీ బాలుర హాస్టల్‌కు 150 మంది సామర్థ్యంతోరూ.6.72కోట్లు మంజూరయ్యాయి. హాస్టళ్ల మంజూరుకు సహకరించిన పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శ్రీనివాస్‌కు చిన్నారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పీజీ విద్యార్థుల చిరకాల కోరిక అయిన హాస్టళ్ల నిర్మాణం త్వరలోనే ప్రారంభమై విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యం కల్పించబడుతుందని తెలిపారు.



## శ్మశానవాటిక ఆక్రమణపై జహీరాబాద్ మజ్లిస్ పార్టీ అధ్యక్షులు అత్తర్ అహ్మద్ మరియు గ్రామస్తుల ఆందోళన

**జహీరాబాద్ మార్చి 11 (ప్రజాక్షేత్రం):**

నియోజకవర్గంలోని న్యాల్కల్ మండలం రుక్మాపూర్ గ్రామంలో పురాతన ముస్లిం శ్మశానవాటికను ఆక్రమించే ప్రయత్నం జరిగినట్లు ఆరోపణలు రావడంతో జహీరాబాద్ ఎంఐఎం పార్టీ అధ్యక్షులు అత్తర్ అహ్మద్ అక్కడికి తమ నాయకులతో చేరుకొని మరియు స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన పత్రికేయులతో మాట్లాడుతూ కొంతమంది వ్యక్తులు తమ భూమికి మార్గం చేసుకునేందుకు శ్మశానవాటిక భాగాన్ని కూల్చివేసి ఆక్రమించేందుకు ప్రయత్నించారని గ్రామస్తులు తెలిపారు. సమాచారం అందుకున్న అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ ఘటనలో ఉపయోగించిన ఒక ట్రాక్టర్ మరియు జేసిబి ను స్వాధీనం చేసుకున్నారు. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ ప్రభు మరియు హద్నూర్ ఎస్ ఐ తెలిపారు. స్థానిక ముస్లిం ప్రతినిధులు, గ్రామస్తులు భూమిని రక్షించి, బాధ్యులపై కఠినమైన అధికారిక చర్యలు తీసుకోవాలని కోరారు.

## పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నుల పంపిణీ.

**వనపర్తి,మార్చి 11 (ప్రజాక్షేత్రం):**




పదో తరగతి పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులను చందాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పాఠశాలలో వీడ్కోలు సమావేశాన్ని కూడా నిర్వహించారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. బొజ్జిబాబు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా చందాపూర్ ఉప సర్పంచ్ నరేందర్ హాజరై విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పదో తరగతి పరీక్షలను సమర్థంగా రాసి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస రెడ్డి,బాలనాగయ్య, విష్ణువర్ధన్,మంజుల, కాత్యాయని, విజయతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.




## రిపోర్టర్ పై దురుసుగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు..

**చేవెళ్ల మర్చి 11(ప్రజాక్షేత్రం):**

అక్రమంగా ఇసుక రవాణా (ఇసుకదంపు) ను ఫోటోలు చిత్రీకరించిన రిపోర్టర్ పై దాడికి యత్నించిన వ్యక్తిపై షాబాద్ పోలీసు స్టేషన్ లో కేసు అయింది..తేదీ 07 శనివారం రోజున చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం లోని నాగర్ గూడ గ్రామం నుండి రుద్రారం వెళ్లే దారిలో పోతుగల్ గ్రామ రెవెన్యూ, ఈసి వాగులో అక్రమ ఇసుక (డంపును) అటువైపుగా వెళ్తున్న రీపోటర్ ఫొటోస్ చిత్రికరించారు. అక్రమ ఇసుక రవాణా, చేస్తున్నా వ్యక్తి సయ్యద్ అజ్జిమ్ తండ్రి సయ్యద్ ఖలీల్, టిజీ 12 ఎ 1772 నంబర్ గల కారుతో వెంబడించి, దాడికి ప్రయత్నించి, దుర్భాషలాడారు. రీపోటర్ వారి నుండి తప్పించుకుని, స్థానిక ఎమ్మార్వో, కార్యాలయంలో, షాబాద్ పోలీసు స్టేషన్ పిర్యాదు చేసారు. ఈ మేరకు షాబాద్ ఎస్ఐ శానం సతీష్ కుమార్ దర్యాప్తు చేసి, కేసు నమోదు చేశారు.





# ప్రజాక్షేత్రం ప్రభావం...

## రోడ్డును ఆక్రమించిన నిర్మాణాలు తొలగింపు

- **రోడ్డుపై బాత్రూమ్, మెట్లు నిర్మాణం... కథనం తరువాత కూల్చివేత**

**శంకర్ పల్లి, మార్చి 11(ప్రజాక్షేత్రం):**



60 ఫీట్ల రోడ్డు కబ్జా...బాత్రూమ్, మెట్లు నిర్మాణం...

- రోడ్డుపై అక్రమ కట్టడాలు... కాలనీవాసులకు ఇబ్బందులు

శంకర్ పల్లి, మార్చి 09(ప్రజాక్షేత్రం):

శంకర్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు శ్రీరామ్ నగర్ కాలనీలో రోడ్డును ఆక్రమించి ఇష్టానుసారంగా కట్టడాలు నిర్మించడం పై కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సుమారు 60 అడుగుల రహదారిని ఆక్రమించి కొందరు గృహ యజమానులు బాత్రూం, మెట్లు నిర్మించడంతో రహదారి ఇరుకుగా మారిందని వారు తెలిపారు. కాలనీలో ఒక ఇంటి యజమాని నడిరోడ్డుపై బాత్రూం నిర్మించడంతో రోడ్డుపై ప్రయాణించే వారికి దుర్వాసన వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు లక్షల రూపాయల వ్యయంతో వేసిన సీసీ రోడ్డును డ్రిల్లింగ్ యంత్రంతో తవ్వి నల్ల కనెక్షన్ కోసం పూర్తిగా ధ్వంసం చేశారని ఆరోపిస్తున్నారు. ఇలాంటి చర్యలపై మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో గృహ యజమానులు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని కాలనీవాసులు విమర్శిస్తున్నారు. అంతే కాకుండా గృహాల వద్ద పార్కింగ్‌కు స్థలం వదలకుండా పూర్తిగా నిర్మాణాలు చేపట్టడంతో వాహనాలను రోడ్డుపైనే నిలిపివేయాల్సి వస్తోందని, దీనివల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ స్పందించి అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

శంకరపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు శ్రీరామ్ నగర్ కాలనీలో రహదారిని ఆక్రమించి నిర్మించిన అక్రమ కట్టడాలను మున్సిపల్ అధికారులు కూల్చివేశారు. సోమవారం ప్రజా క్షేత్రంలో ప్రచురితమైన కథనానికి స్పందించిన అధికారులు బుధవారం సంఘటనా స్థలానికి చేరుకుని చర్యలు చేపట్టారు. కాలనీలో సుమారు 60 అడుగుల రహదారిని ఆక్రమించి బాత్రూమ్, మెట్లు నిర్మించడం వల్ల రహదారి ఇరుకుగా మారి కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు గతంలో ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా ఒక ఇంటి యజమాని నడిరోడ్డుపై నిర్మించిన బాత్రూమ్ కారణంగా దుర్వాసన వస్తోందని, రాకపోకలకు ఆటంకం కలుగుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్డును డ్రిల్లింగ్ యంత్రాలతో తవ్వి నీటి కనెక్షన్లు ఏర్పాటు చేయడంతో రహదారి ధ్వంసమైందని కూడా స్థానికులు ఆరోపించారు. ఈ విషయాలను పత్రికలో కథనంగా వెలువడటంతో మున్సిపల్ అధికారులు అప్రమత్తమై అక్రమ నిర్మాణాలను గుర్తించి కూల్చివేశారు. రోడ్డును ఆక్రమించి నిర్మించిన బాత్రూమ్, మెట్లు తదితర నిర్మాణాలను తొలగించడంతో కాలనీవాసులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై ఇలాంటి ఆక్రమణలు జరగకుండా మున్సిపల్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.






## శ్రీరామ థియేటర్ యజమాని కృష్ణ కుమార్ రెడ్డి మృతి

- **నివాళులర్పించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి.**

**వనపర్తి,మార్చి 11 (ప్రజాక్షేత్రం):**

వనపర్తి పట్టణానికి చెందిన శ్రీరామ థియేటర్ యజమాని మూలమల్ల కృష్ణ కుమార్ రెడ్డి మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఆయన బుధవారం కన్నుమూశారు. ఆయన మృతితో వనపర్తి పట్టణంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కృష్ణ కుమార్ రెడ్డి మృతి వార్త తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బుధవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసానికి వెళ్లి మృతదేహంపై పుష్పగుచ్చం ఉంచి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకిటి శ్రీధర్, కౌన్సిలర్ మురళి సాగర్, బండారు కృష్ణ, గంధం బాలపేరు, వేణు రెడ్డి, రవి ప్రకాష్ రెడ్డి, వెంకట సాగర్, పరంజ్యోతి,డాక్టర్ డానియల్, చిట్యాల రాము తదితరులు పాల్గొన్నారు.





# కాప్రా–నాచారం సర్కిల్‌లో విచ్చలవిడిగా అనుమతి లేని నిర్మాణాలు

- **కాప్రా–నాచారం సర్కిల్‌లో విచ్చలవిడిగా అనుమతి లేని నిర్మాణాలు**
- **ఎల్లారెడ్డిగూడ, మల్లాపూర్ బ్యాంక్ కాలనీల్లో పుట్టగొడుగుల్లా భవనాలు – చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్**

**కాప్రా,మార్చి 11(ప్రజాక్షేత్రం):**








మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కాప్రా-నాచారం సర్కిల్ పరిధిలో అనుమతులు లేకుండా భవన నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. ముఖ్యంగా ఎల్లారెడ్డిగూడ, మల్లాపూర్ బ్యాంక్ కాలనీల్లో మున్సిపల్ అనుమతులు లేకుండానే పలు నిర్మాణాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. పుట్టగొడుగుల్లా కొత్త భవనాలు నిర్మాణం అవుతున్నప్పటికీ సంబంధిత మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వారు విమర్శిస్తున్నారు.

స్థానికుల సమాచారం ప్రకారం, అనుమతులు లేకుండా కొందరు నిర్మాణదారులు అదనపు అంతస్తులు నిర్మించడం, ప్లాన్‌కు విరుద్ధంగా భవనాలను విస్తరించడం జరుగుతోంది. దీనివల్ల కాలనీల్లో మౌలిక సదుపాయాలపై తీవ్ర ఒత్తిడి పడుతోందని వారు తెలిపారు. రహదారులు సన్నగా ఉండటంతో పాటు పార్కింగ్ సమస్యలు పెరుగుతున్నాయి. అలాగే డ్రైనేజ్, తాగునీటి సరఫరాపై కూడా ప్రభావం పడుతోందని కాలనీవాసులు చెబుతున్నారు.

మున్సిపల్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పెద్దగా స్పందన కనిపించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నా అధికారులు చోద్యం చూస్తూ ఉండటంపై వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కొన్ని నిర్మాణాలు పూర్తయ్యే దశకు చేరుకున్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి నోటీసులు జారీ చేయలేదని వారు పేర్కొన్నారు. అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడితే భవిష్యత్తులో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని కూడా స్థానికులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా ఫైర్ సేఫ్టీ, పార్కింగ్, సెట్‌బ్యాక్ నిబంధనలు పాటించకపోవడం వల్ల కాలనీల భద్రతకు ముప్పు వాటిల్లే పరిస్థితి ఉందని వారు తెలిపారు.

ఇలాంటి అక్రమ నిర్మాణాలను వెంటనే గుర్తించి నిలిపివేయాలని, ఇప్పటికే జరుగుతున్న నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్న వారిపై జరిమానాలు విధించడం తో పాటు అవసరమైతే నిర్మాణాలను కూల్చివేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

కాలనీల అభివృద్ధి, భద్రత దృష్ట్యా అధికారులు వెంటనే స్పందించి పరిస్థితిని నియంత్రించాలని స్థానికులు కోరుతున్నారు. లేదంటే భవిష్యత్తులో పెద్ద సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.

## కూతురిపై అత్యాచారం చేసిన తండ్రికి 20 ఏళ్ల జైలు

**వనపర్తి జిల్లా మార్చి 11(ప్రజాక్షేత్రం):**



కన్న కూతురిపై అత్యాచారానికి పాల్పడిన కేసులో నేరం రుజువై నందుకు నిందితుడికి 20 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.20 వేల జరిమానా విధిస్తూ వనపర్తి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్. సునీత తీర్పు ఇచ్చారని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి తెలిపారు. వనపర్తి జిల్లా పానగల్ మండలానికి చెందిన వల్లెపోలు కురుమయ్య తన సొంత కూతురుకు బుక్కులు ఇప్పిస్తానని చెప్పి నమ్మించి, పెబ్బేరు పోలీస్ స్టేషన్ పరిధిలోని రంగాపురం గ్రామ సమీపంలో జూరాల కాల్వ దగ్గర తేది 0305 2025 న మధ్యాహ్న సమయంలో అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయాన్ని బాలిక తన తల్లికి తెలియజేయగా, తల్లి తేది 0705 2025 న పెబ్బేరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న పెబ్బేరు ఎస్సై యుగంధర్ రెడ్డి కేసు నమోదు చేయగా, కొత్తకోట సీఐ రాంబాబు దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా సాంకేతిక ఆధారాలు సేకరించడం, బాధితురాలి వాంగ్మూలం నమోదు చేయడం అవసరమైన చట్టపరమైన చర్యలు పూర్తి చేసి, నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. తరువాత కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ఆదేశాల మేరకు సీఐ రాంబాబు, ఎస్సై యుగంధర్ రెడ్డి, కోర్టు లైజనింగ్ అధికారి హెడ్ కానిస్టేబుల్ సత్యం, కోర్టు కానిస్టేబుల్ సంజీవయ్య సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాసచారి వాదనలు వినిపించారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్. సునీత నిందితుడిపై నేరం నిరూపితమైందని నిర్ధారించి 20 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.20 వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.ఈ కేసులో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన పోలీసు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్, కోర్టు డ్యూటీ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## బిస్వాల్ కమిటీ సీఎంకు గుర్తు లేదా ఉద్యోగాల భర్తీకి తక్షణమే నోటిఫికేషన్లు విడుదల చేయాలి

**సంగారెడ్డి మార్చి 11(ప్రజాక్షేత్రం):**

మండలిలో నిరుద్యోగుల గొంతుకనవుతా నిరుద్యోగులను దగా చేసిన కాంగ్రెస్ టీజీపీఎస్సీ ని కలిసిన ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి బుర్ర వెంకటేశంకు వినతి పత్రం అందజేత రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అన్ని ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి తక్షణమే నోటిఫికేషన్లు విడుదల చేయాలని ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం టీజీపీఎస్సీ కార్యాలయంలో చైర్మన్ బుర్ర వెంకటేష్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత ఎన్నికల ముందు ఇప్పుడు ఉన్న సీఎం రేవంత్ రెడ్డి బిస్వాల్ కమిటీ అని తరచూ ప్రస్తావించే వాడని , వచ్చిన తర్వాత సీఎంకు బిస్వాల్ కమిటీ గుర్తుకు రావడం లేదన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను దగా చేసిందని ఆరోపించారు. అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచిన ఇప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలను కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియామకం చేపట్టిన ఉద్యోగులపై శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్టంలో గ్రూప్ 1,2,3,4 ఉద్యోగ ప్రకటనలతో పాటు సీడీపీవో, విద్యుత్ శాఖలో ఏఈ, ఏ ఈఈ, వ్యవసాయ శాఖలో ఏవో, ఏఈవో, రవాణా శాఖలో ఏ ఎమ్ వి ఐ, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ లో ఎఫ్ బి ఓ, ఎఫ్ ఎస్ ఓ, ఎఫ్ ఆర్ వో , లతో పాటు ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జూనియర్ లెక్చరర్, పోస్టులను వెంటనే భర్తీ చేసి ఉన్నత విద్యను మరింత బలోపేతం చేయాలని ఆయనను కోరారు. ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఆ విషయాన్ని పట్టించుకోవడం లేదన్నారు. నిరుద్యోగుల పక్షాన తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వచ్చే బడ్జెట్ సెషన్ లో నిరుద్యోగుల సమస్యలను మండలిలో ప్రస్తావిస్తామన్నారు. దీనికి టీజీపీఎస్సీ చైర్మన్ సానుకూలంగా స్పందించినట్లు అంజిరెడ్డి తెలిపారు.






## సరూర్నగర్ డివిజన్ చెరుకు తోట కాలనీలో పొంగిపొర్లుతున్న డ్రైనేజ్

- **డ్రైనేజ్ వాసనతో భరించలేకపోతున్న కాలనీ వాసులు**
- **సరూర్నగర్ డివిజన్ కాలనీ సంక్షేమ సంఘాల జేఏసీ అధ్యక్షుడు బేర బాలకిషన్**

**మహేశ్వరం, మార్చ్ 10(ప్రజాక్షేత్రం):**

సరూర్నగర్ డివిజన్ చెరుకు తోట కాలనీలో పది రోజులుగా డ్రైనేజీ నీళ్లు పొంగిపొర్లుతూ చెరుకు తోట కాలని మొత్తం దుర్వాసనతో భరించలేకపోతున్న కాలనీ వాసులు సందర్భంగా చెరుకుతోట కాలనీ ప్రజలు ఎదుర్కొట్టిన సమస్యలను మంగళవారం ఉదయం చెరుకు తోట సరూర్నగర్ డివిజన్ వాటర్ వర్క్స్ డీజీఎం చందు నాయక్, వాటర్ వర్క్స్ వర్క్ ఇన్స్పెక్టర్లు, రాజేష్ నాయక్ గల్ఫర్ సిబ్బందితో సమస్య ఉన్న ప్రాంతానికి అధికారులను పిలిపించి సమస్య సరూర్నగర్ డివిజన్ కాలనీ సంక్షేమ సంఘాల జేఏసీ అధ్యక్షులు బేర బాలకిషన్ కాలనీవాసులు యువ నాయకులు రంజిత్. పోచమ్మ కాలనీ నార్త్ సంక్షేమ సంఘం నాయకులు శ్రీనివాస్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి మోహన్ ఆచారి మహిళా నాయకులతో కలిసి వారి దృష్టికి తీసుకొని వచ్చారు. ఈ సందర్భంగా అధికారులను తీసుకొని కాలనీ అంతా కలియ తిరుగుతూ డ్రైనేజీ నీళ్లు పర్మినెంట్ గా రాకుండా శాశ్వత పరిష్కారం కనుక్కోవాలని డీజీఎం చందు నాయక్ దృష్టికి తీసుకొని వచ్చారు. వారం రోజుల్లో డ్రైనేజీ లేను కొత్తగా మార్చేసి. సమస్యను పరిష్కరిస్తామని. వాటర్ వర్క్స్ డీజీఎం చందు నాయక్ వారి సిబ్బంది. బాలకిషన్ గారికి హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా సరూర్నగర్ డివిజన్ కాలనీ సంక్షేమ సంఘాల జేఏసీ అధ్యక్షులు బేర బాలకిషన్ మాట్లాడుతూ ఒక చెరుకు తోట కాలనీలోనే కాకుండా. సరూర్నగర్ డివిజన్ పరిధిలోని సరూర్నగర్ ఓల్డ్ విలేజ్. పోచమ్మ బాగ్ కాలనీ పంజాల అనిల్ కుమార్ కాలనీ హుడా కాలనీ హుడా కాంప్లెక్స్ అంబేద్కర్ నగర్లో లోని అనేక కాలనీలలో వాటర్ వర్క్స్ అధికారుల సమన్వయ లోపంతో డ్రైనేజీ లైన్లన్నీ ఇక్కడ డ్యామేజ్ అయినవి గుర్తించలేని పరిస్థితుల్లో ఉన్నారని వెంటనే వాటర్ వర్క్స్ అధికారులు. జిహెచ్ఎంసి అధికారులు. సమన్వయతో పనిచేసి సరూర్నగర్ డివిజన్లో ఉన్నటువంటి రోడ్ల సమస్యను వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని. వారం పది రోజుల్లో పరిస్థితి చక్కబడకపోతే. వేలాదిమంది కాలనీవాసులతో. మహిళా సంఘాలతో జిహెచ్ఎంసి సరూర్నగర్ సర్కిల్ ముందు ప్రజల పక్షాన సమస్యల పరిష్కారం కోసం సత్యాగ్రహం నిర్వహిస్తామని బాలకిషన్ అధికారులను హెచ్చరించారు.





## సర్కార్ ఆసుపత్రిలో సుఖప్రసవాల రికార్డు

- అయిదు గంటల్లో అయిదు సుఖ ప్రసవాలు
- అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రిలో అరుదైన ఘట్టం

**అశ్వారావుపేట మార్చి 11 (ప్రజాక్షేత్రం):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావు పేట ఏరియా ఆసుపత్రిలో వైద్య సిబ్బంది అయిదు గంటల వ్యవధిలో అయిదు సాధారణ ప్రసవాలు నిర్వహించి ప్రత్యేక గుర్తింపు పొందారు. నిన్న అర్ధరాత్రి 12 గంటల నుంచి నేడు తెల్లవారుజామున 5 గంటలలోపు ఈ సుఖ ప్రసవాలు జరిగాయి. వీరిలో ముగ్గురు మగ పిల్లలు, ఇద్దరు ఆడ పిల్లలు జన్మించారు. తల్లి-బిడ్డలు అందరూ క్షేమంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాధా రుక్మిణి మాట్లాడుతూ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రి సేవలపై ప్రజలకు నమ్మకం పెంచేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గతంలో సురక్షిత ప్రసవాల కోసం గర్భిణీలు సుమారు 80 కిలోమీటర్ల దూరంలో ఉన్న కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాల్సి వచ్చేదని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, డీసీహెచ్ఎస్ రవిబాబు సహకారంతో ఆసుపత్రిలో 24 గంటల ప్రసూతి వైద్యుల పర్యవేక్షణ, ఆపరేషన్ థియేటర్, మెటర్నిటీ వార్డుల్లో ఏసీ సౌకర్యం, ఇతర మౌలిక వసతులు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. అదనంగా టిఫ్ స్కాన్, రక్త పరీక్షలు వంటి అన్ని వైద్య సేవలు కూడా అందుబాటులో ఉన్నాయని చెప్పారు. దీంతో గర్భిణీలు స్థానిక ఆసుపత్రిలోనే ప్రసవాలకు ముందుకొస్తున్నారని వివరించారు. ఈ సందర్భంగా ప్రసూతి వైద్యురాలు డాక్టర్ మౌనిక, హెడ్ నర్సింగ్ ఆఫీసర్ ఆశ వర్ధిని, నర్సింగ్ ఆఫీసర్ వీర కుమారి, ఏఎన్ఎం సుజాత, పీసీ అనూష తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్


**కామారెడ్డి జిల్లా మార్చి11 (ప్రజాక్షేత్రం):**

కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం లో ఈరోజు 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఆరోగ్య శిబిరం భాగంగా హను మాజీపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కార్యక్రమం నిర్వహించబడింది ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ లావణ్య ఇంకా గౌడ్ చేతుల మీదగా ప్రారంభించారు ఇట్టి కార్యక్రమం లో ఉప సర్పంచ్ బాబు నాయక్ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రసన్న హెచ్ ఓ రవి సూపర్వైజర ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నార ఈ శిబిరం ప్రత్యేక నిపుణులు వైద్యుల ద్వారా మరింత ఆరోగ్య పరీక్షలు మరియు చికిత్స కోసం నిర్వహించబడింది.ఈ శిబిరంలో పాల్గొన్న నిపుణుల గైనకాలజిస్ట్ జనరల్ మెడిసిన్ డెంటల్ పిల్లల వైద్యుల కంటి వైద్యులు ఆర్థోపెడిక్ ఈ శిబిరాన్న డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ విద్య సందర్శించడం జరిగింది.



## స్మశాన వాటిక ప్రాంగణాల్లో మౌలిక సదుపాయాల కోసం వినతిపత్రం

- స్మశాన వాటికల వద్ద కనీస సదుపాయాలు లేక ప్రజల ఇబ్బందులు
- చివరి వీడ్కోలుకే నీరు లేదు... స్మశాన వాటికల దుర్వస్థితి బహిర్గతం



**కుత్బుల్లాపూర్,మార్చి 11 (ప్రజాక్షేత్రం):**

కుత్బుల్లాపూర్ డివిజన్-286 పరిధిలోని స్మశాన వాటిక ప్రాంగణాల్లో కనీస సౌకర్యాల లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం నల్ల జై శంకర్ గౌడ్ జీడిమెట్ల సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాధుల ప్రాంగణాలు ప్రస్తుతం నిర్లక్ష్యానికి గురై దుర్వస్థితిలో ఉన్నాయని తెలిపారు. పరిశుభ్రత లేకపోవడం, నిర్వహణ సరిగా లేకపోవడం వల్ల అక్కడికి వచ్చే ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా వాష్‌రూమ్‌లు పూర్తిగా దెబ్బతిన్న స్థితిలో ఉండి ఉపయోగించలేని పరిస్థితి నెలకొన్నదని అన్నారు. తాగునీటి సౌకర్యం లేకపోవడం వల్ల అంత్యక్రియల కోసం వచ్చే కుటుంబాలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నాయని తెలిపారు.

గతంలో ఏర్పాటు చేసిన బోర్‌వెల్ కూడా పనిచేయకపోవడంతో సమస్య మరింత తీవ్రమైందని ఆయన పేర్కొన్నారు. స్మశాన వాటిక ప్రాంగణాలు గౌరవప్రదమైన ప్రదేశాలు కావడంతో అక్కడ కనీస పౌర సౌకర్యాలు కల్పించడం అధికారుల బాధ్యత అని తెలిపారు.

సమాధుల వద్ద బోర్‌వెల్ మరమ్మత్తులు చేయడం, వాష్‌రూమ్‌లను పునరుద్ధరించడం, క్రమం తప్పకుండా పరిశుభ్రత నిర్వహించడం, మొక్కలు నాటడం వంటి అభివృద్ధి పనులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న 99 ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం కింద ఈ పనులను వెంటనే చేపట్టాలని అధికారులను కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు పులి బాలరాం, ప్రముఖ న్యాయవాది కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి..

- సురక్షిత త్రాగునీటి వినియోగంపై ప్రజలకు అవగాహన అవసరం
- చదువుల్లో ముందుండాలంటే విద్యార్థుల వంద శాతం హాజరు తప్పనిసరి
- చంద్రుగొండ మండల పర్యటన లో జిల్లా కలెక్టర్ అంకిత్.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 11(ప్రజాక్షేత్రం):**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలో బుధవారం జిల్లా కలెక్టర్ అంకిత్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలోని బెండలపాడు గ్రామం సహా పలు ప్రాంతాల్లో పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్ర నిర్మాణం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు, ఆశ్రమ పాఠశాల, బస్టాండ్ పారిశుధ్య కార్యక్రమాలు తదితర అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మిషన్ భగీరథ ఆధ్వర్యంలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహించిన సురక్షిత త్రాగునీటి వినియోగంపై అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోర్ నీరు, మిషన్ భగీరథ నీరు, ఆర్వో ప్లాంట్ ద్వారా శుద్ధి చేసిన నీటిలో లవణాల తేడాలను ప్రయోగాత్మకంగా ప్రజలకు వివరించారు. త్రాగునీటిలో ఉండే సహజ మినరల్స్ మన శరీరానికి అత్యంత అవసరమని, అధికంగా శుద్ధి చేసిన నీటిని మాత్రమే వినియోగించడం వల్ల అవసరమైన లవణాలు తగ్గి ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశముందని తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా అందుతున్న సురక్షిత మంచినీటిని ప్రజలు తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. ప్రజల్లో సురక్షిత త్రాగునీటి వినియోగంపై అవగాహన పెంపొందించేందుకు అధికారులు మరింత చురుకుగా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అలాగే రేపు నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులకు నిర్వహించనున్న ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాల్గొని ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో చురుకుగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం బెండలపాడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న మధ్యాహ్న భోజనం, వారానికి ఎన్ని గుడ్లు అందుతున్నాయి, భోజనం నాణ్యత ఎలా ఉందనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల తరగతి గదిలో ఏర్పాటు చేసిన పెయింటింగ్‌లు పరిశీలించి అభినందించారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడిన కలెక్టర్ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, హాజరు శాతం, మరుగుదొడ్ల సంఖ్య, వాటి పరిశుభ్రత వంటి అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలలో 120 మంది విద్యార్థులు ఉండగా హాజరు శాతం తక్కువగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్ దీనిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు తరగతులకు క్రమం తప్పకుండా హాజరు కాకపోతే చదువుల్లో వెనుకబడే ప్రమాదం ఉంటుందని తెలిపారు. ప్రతి విద్యార్థి పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరు అయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. అవసరమైతే విద్యార్థుల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి పిల్లలను పాఠశాలకు పంపేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. పాఠశాలలోని మరుగుదొడ్ల పరిశుభ్రతను పరిశీలించి వాటిని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని సూచించారు. వంటగదిలో ఆహార పదార్థాలు, నిల్వ సరుకులను తనిఖీ చేసి విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనం అందించాలని అధికారులకు సూచించారు. గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. పలువురు లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణ పనులను ప్రత్యక్షంగా తనిఖీ చేసి పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.





## అప్పుల బాధ తాళలేక ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**కామారెడ్డి జిల్లా మార్చి 11 (ప్రజాక్షేత్రం):**

కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం లో బోర్లం గ్రామంలో ఆర్థిక ఇబ్బందులు, అప్పుల బాధ తాళలేక బాన్సువాడ మండలం బోర్లం గ్రామానికి చెందిన ఫొటోగ్రాఫర్ మన్నే గంగాధర్ (33) బుధవారం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. మద్యానికి బానిసైన ఆయన, అప్పులు ఎక్కువ కావడంతో ఈ ఘాతుకానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి భార్య లావణ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## సదాశివపేట మున్సిపాలిటీ 18వ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ మరియు చెత్త సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్న 18వ వార్డు కౌన్సిలర్ బిట్ల నికిత ప్రేమ్.

**సంగారెడ్డి మార్చి 11(ప్రజాక్షేత్రం):**

ప్రజలకు ఇబ్బంది కలగకుండా డ్రైనేజీ శుభ్రపరచడం, చెత్తను తొలగించడం వంటి పనులను స్వయంగా పర్యవేక్షిస్తూ అధికారులు మరియు సిబ్బందితో కలిసి పనులను పూర్తిచేయిస్తున్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ ముందుండే ప్రజా ప్రతినిధిగా వారి సేవలు అభినందనీయం.










## చింతల్ సర్కిల్ లో కమిషనర్ ఉదయం ఆకస్మిక తనిఖీ

- జంట డబ్బాలు ఏర్పాటు చేయాలి...వ్యాపారులకు ఆదేశాలు
- రోడ్లపై చెత్త వేయొద్దు... ప్రజలకు కమిషనర్ శ్రీజన సూచన

**కుత్బుల్లాపూర్ మార్చి 11 (ప్రజాక్షేత్రం):**

పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తూ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బుధవారం ఉదయం చింతల్ సర్కిల్ పరిధిలో ఆకస్మిక ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించారు. గాంధీనగర్, చింతల్ ప్రాంతాల్లో పర్యటించిన కమిషనర్ ఇంటింటి చెత్త సేకరణ, పారిశుధ్య పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక నివాసితులతో మాట్లాడిన కమిషనర్, ఎస్ఏటీ వాహనాల ద్వారా 100 శాతం ఇంటింటి చెత్త సేకరణ జరిగేలా చూడాలని సూచించారు. చెత్తను రహదారులపై లేదా మధ్యదారుల్లో వేయకుండా ప్రజలు సహకరించాలని కోరారు. అలాగే వ్యర్థాల సరైన నిర్వహణ కోసం వాణిజ్య సంస్థలు తప్పనిసరిగా జంట డబ్బాలను ఏర్పాటు చేసి వాటిని ఉపయోగించాలని ఆదేశించారు. చెత్త దుర్బల పాయింట్లు (జీవీపీలు) వెంటనే తొలగించి, పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. రహదారి మధ్యలో చెత్త వేయడం, చెత్త తొలగింపులో ఆలస్యం వంటి సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ పర్యటనలో చింతల్ డిప్యూటీ కమిషనర్ లావణ్య మరియు వివిధ శాఖల అధికారులు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.



## ఎంఈఓ కు వినతి పత్రం అందజేసిన ఎస్ జి టి ఉపాధ్యాయులు

**కామారెడ్డి జిల్లా మార్చి 11 (ప్రజాక్షేత్రం):**

కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో ఎస్ జి టి ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు వినతిపత్రం అందజేశారు.ఈ సంవత్సరం నిర్వహించబోయే జనగణన2026లో నందు ఎస్జీటీ ఉపాధ్యాయులందరికీ యధావిధిగా డ్యూటీలు కేటాయించాలి.ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులకు సీనియర్ ఎస్ జి టి ఉపాధ్యాయులకు సూపర్వైజర్ గా డ్యూటీలు కేటాయించాలి.2025 వేసవి సెలవుల్లో శిక్షణలో పాల్గొన్న వారికి ఈ ఎల్ ఎస్ ప్రొసీడింగ్ ఇవ్వగలరు.గ్రామపంచాయతీ పేస్ IIలో ఎన్నికల విధులను నిర్వహించిన ఉపాధ్యాయులకు సీసీఎల్ మంజూరు చేయగలరు. SEAS సర్వేలో పాల్గొన్న ఎస్ జి టి ఉపాధ్యాయులకు గౌరవేతనాన్ని మంజూరు చేయుట గురించి చర్యలు తీసుకోగలరని వినతిపత్రం అందచేశారు.ఈ కార్యక్రమంలో ఎస్జీటీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యాల సంతోష్,బాన్సువాడ ఎస్ జి టి సంఘం నాయకులు శ్రీకాంత్,నంద్యాల రవి కుమార్, సంజయ్,పండరి,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.





## అనారోగ్యంతో మృతి చెందిన యువతీ కుటుంబానికి ఆర్థిక సాయం

**వలిగొండ,మార్చి 11(ప్రజాక్షేత్రం):**

వలిగొండ మండలం అయ్యప్ప కాలనీలో నివాసం ఉంటున్న కీర్తిశేషులు పోతగాని సత్తయ్య కుమార్తె పోతగాని భాగ్య అనారోగ్యంతో బుధవారం ఉదయం మృతి చెందింది. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి తన సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుంభం వెంకటపాపిరెడ్డి,బత్తిని సహదేవ్,మారగోని మల్లయ్య, కూర వెంకటేశం ,బెలిదే దామోదర్, గంగరాజు సాయిలు, దబ్బటి వెంకన్న,మార్క భగవంతు,లగోని రాఘవేందర్,పబ్బు నాని గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ కోతలను అరికట్టాలి.

- **సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి**

**వలిగొండ మార్చి 11(ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం బుధవారం రోజున సుంకిశాల గ్రామంలో విద్యుత్ కోతలను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ ఇటీవల కాలంలో విద్యుత్ కోతలు పెరిగాయని ప్రస్తుతం వేసవికాలంలో ఇవి మరింత పెరగడంతో దీనివల్ల రైతులు విద్యుత్ ఎప్పుడు వస్తుందోనని ఎదురు చూడాల్సి వస్తుందని తమ మోటర్లు కాలిపోతున్నాయని దీని వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని మరోవైపు జనావాసాల్లో ఉండే ప్రజలు విద్యుత్ కోతల వల్ల తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం అధికారులు విద్యుత్ కోతలను నివారించి సక్రమమైన విద్యుత్తును అందించాలని డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య,చెరుకు జంగయ్య, మంగ పాండు,పోలేపల్లి ఉప్పలయ్య,ఈతాప నగేష్,కాటేపల్లి వెంకటేశం, పోలేపల్లి పెద్ద స్వామి,బోదాసు సోములు,రాజు తదితరులు పాల్గొన్నారు

## కుటుంబ కలహాలతో కూలీ ఆత్మహత్య

**కీసర,మార్చి 11(ప్రజాక్షేత్రం):**



కుటుంబ కలహాల కారణంగా ఓ వ్యక్తి విషం సేవించి మృతి చెందిన ఘటన కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం గోదుమకుంట గ్రామానికి చెందిన చిరా లక్ష్మయ్య (50) కూలీగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కుటుంబంలో కలహాలు కొనసాగుతుండటంతో ఈ నెల 10న థమ్స్ అప్‌లో గుర్తు తెలియని విష పదార్థం కలిపి సేవించాడు. అస్వస్థతకు గురైన లక్ష్మయ్యను కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ ద్వారా సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం ఉదయం 9.58 గంటలకు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి కుమారుడు చిరా రవీందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కీసర పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బడ్జెట్ సమావేశంలో ఉద్యమకారుల బిల్లు ప్రవేశపెట్టాలి

- **సంగిశెట్టి క్రిస్టఫర్**

**వలిగొండ మార్చి 11(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ మార్చి రాష్ట్రసాధన కోసం సీమాంధ్ర దోపిడీ పాలనపై తెలంగాణ ప్రజలు తిరుగుబాటు జెండా ఎత్తి తెలంగాణ ఉద్యమ చరిత్రలో పోలీసుల బూట్ల చప్పులతో తుపాకి తూటలతో ప్రజా ఉద్యమాన్ని ఆపలేరని తెలంగాణ ప్రజలు గర్జించి రాష్ట్రాన్ని సాధించి 13 సంవత్సరాలు అవుతున్నప్పటికీ నేటికీ రాష్ట్రాన్ని సాధించడంలో అమరుల కుటుంబాలను త్యాగాలు చేసిన ఉద్యమకారులను గుర్తించాలన్నారు.



# నేడు వనపర్తిలో సర్పంచులు, కౌన్సిలర్లకు శిక్షణ.

**వనపర్తి,మార్చి 11 (ప్రజాక్షేత్రం):**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలో కొత్తగా ఎన్నికైన సర్పంచులు, కౌన్సిలర్లకు నేడు నిర్వహించనున్న ఒక రోజు శిక్షణ కార్యక్రమానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఎన్. ఖీమ్య నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కళ్యాణ సాయి గార్డెన్‌లో జరగనున్న శిక్షణ, అవగాహన కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, జడ్పీ సీఈఓ యాదయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీపీఓ రఘునాథ్ రెడ్డి, తహసిల్దార్ రమేష్ రెడ్డి తదితరులతో కలిసి వేదిక, ఇతర ఏర్పాట్లను సమీక్షించారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల చైర్‌పర్సన్‌లు, వైస్ చైర్‌పర్సన్‌లు, కౌన్సిలర్లు, గ్రామ సర్పంచులు ఈ కార్యక్రమానికి హాజరవుతారని తెలిపారు. వారికి శిక్షణతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, శాసన సభ్యులు, జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులకు మార్గదర్శనం చేస్తారని చెప్పారు. కార్యక్రమానికి వచ్చే ప్రజాప్రతినిధులకు ఎలాంటి లోటు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.



వేదిక ఏర్పాటు, తాగునీరు, మధ్యాహ్న భోజనం, ఎల్‌ఈడీ స్క్రీన్, ఫోటో ఎగ్జిబిషన్ తదితర ఏర్పాట్లను సమర్థంగా నిర్వహించాలని ఆదేశించారు.







## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత

- **యడారి శివరామకృష్ణ టీ టైప్స్ సారపాక**

**బూర్గంపాడు మార్చి 11 (ప్రజాక్షేత్రం):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక మసీదు రోడ్డు నందు గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి చదువుతున్న 67 మంది (తెలుగు మీడియం మరియు ఇంగ్లీష్ మీడియం) విద్యార్థిని విద్యార్థులకు బుధవారం నాడు పాఠశాలలో నిర్వహించే ఫేర్వెల్ డే సందర్భంగా బూర్గంపహాడ్ ప్రెస్ క్లబ్ మీడియా డెవలప్మెంట్ సొసైటీ (రిజిస్ట్రేషన్ నెంబర్ 259/2025) ప్రెస్ క్లబ్ అధ్యక్షులు,తెలంగాణ వాణి ప్రతినిధి, టీ టైప్స్ అధినేత యడారి శివరామకృష్ణ తన తండ్రి కీ'శే' యడారి సీతారాములు (సీతయ్య) జ్ఞాపకార్థంగా తన సొంత ఖర్చులతో సారపాక ప్రభుత్వ పాఠశాల నందు అదేవిధంగా సారపాక లోని కొందరు పేద విద్యార్థులకు కలిపి 40 కిట్ల పరీక్ష సామాగ్రిని (పరీక్ష పాడ్, రెండు పెన్నులు, స్కేలు, పెన్సిల్స్, ఎరేజర్, షార్ప్ నర్) లను విద్యార్థిని విద్యార్థులకు, శివరామకృష్ణ మిత్రులైనటువంటి గార్లపాటి సుధాకర్,బనాత రాజా మిత్రులతో అందజేశారు.ఈ సందర్భంగా యడారి శివ రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేయుటకు సహకరించిన పాఠశాల హెడ్మిస్ట్రెస్ దూద,సహచర అధ్యాపకుల బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ అదేవిధంగా పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎంతో శ్రద్ధతో, సమయానుకూలతతో, ఎటువంటి ఒత్తిళ్లు, ప్రేరణ కు గురికాకుండా పరీక్షల పై ప్రత్యేక దృష్టిసారించి పరీక్ష ఫలితాలలో అత్యధిక మార్కులతో విజయం సాధించాలని తల్లిదండ్రుల, చదువు నేర్పిన గురువుల ఆశలు ఆశయాల ను తప్పకుండా నెరవేర్చాలని, అత్యధిక మార్కులతో విజయాలు సాధించి మీరు చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలియజేశారు,అదేవిధంగా ప్రతి సేవ కార్యక్రమానికి ఎల్లప్పుడు మా వెన్నుండి ముందుకు నడిపిస్తున్న మా మిత్ర బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు సత్యనారాయణ ఇంచార్జ్ హెడమాస్టర్, కృష్ణవేణి , శ్రీదేవి, శైలజ, హేమ, నాగేశ్వరావు, వ్యాస్, రమణ, ఉమా మహేశ్వరావు. శ్రీనివాసు, గాంధీ,మల్లారావు, సత్య, శిలా,సీత, స్వరూప, బూర్గంపహాడ్ ప్రెస్ క్లబ్ మీడియా డెవలప్మెంట్ సొసైటీ సెక్రటరీ కేసు పాక రాజు,ఆర్ వెంకట్,ఎస్డి బాబాజీ,ముదిగొండ రాజేష్,మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 14 వ వార్డులో అక్రమ కట్టడాలను అన్నింటిని తొలగించండి కమిషనర్ గారు

- **-బిజెపి మండల పార్టీ అధ్యక్షురాలు గండేటి గాయత్రి గౌడ్**
- **-అక్రమ కట్టడాలకు ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు**
- **-అక్రమంగా నిర్మించిన అన్నింటిని తొలగించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్**

**శంకర్‌పల్లి మార్చి 11(ప్రజాక్షేత్రం):**



శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని 14వ వార్డు శ్రీరామ్ నగర్ కాలనీలో రోడ్డుపై అక్రమంగా కొందరు కట్టడాలు నిర్మించారని బిజెపి మండల మహిళా అధ్యక్షురాలు గండేటి గాయత్రి గౌడ్ ఆరోపించారు. కాలనీ వెంచర్ 11 ఎకరాల లే అవుట్ ప్రకారం 60 అడుగుల సీసీ రోడ్డుపై కొందరు గృహ యజమానులు మెట్లు, కార్ పార్కింగ్ కొరకు రేకుల షెడ్లు, దుకాణాలకు డబ్బాలు, ఫుట్పాత్ కబ్జా చేసి జాలీలు నిర్మించడంతో రహదారి ఇరుకుగా మారిందని కాలనీవాసులు తెలిపారు. లక్ష రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్లను డ్రిల్లింగ్ యంత్రంతో నల్ల కలెక్షన్లు తీసుకుంటున్నారని తెలిపారు. ఇలాంటి వారిపై మున్సిపల్ అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇల్లు నిర్మించుకున్న వారు తమ వాహనాలకొరకు స్థలాలు కేటాయించకపోవడంతో రోడ్డుపైనే వారి వాహనాలు నిలిపివేస్తున్నారు. దీంతో వాహనాలు రాకపోకలకు ఇబ్బందులు కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాల్లో మున్సిపల్ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని, కాలనీ వాసులందరికీ చట్టరీత్యా న్యాయం చేయాలని బిజెపి నేత గాయత్రి డిమాండ్ చేశారు.



## మార్చి 12 వ తేదీన బంజారాహిల్స్ లోని పార్క్ హయత్ హోటల్ వేదికగా అత్యంత వైభవంగా శ్రీ వాసవీ మహాశక్తి మహోత్సవం

**బంజారాహిల్స్ మార్చి 11(ప్రజాక్షేత్రం):**

ఓం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వర్యై నమః భక్తిభావం వెల్లివిరిసేలా, ఆధ్యాత్మిక తేజస్సు దశదిశలా వ్యాపించేలా జగన్మాత, కరుణామయి శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి ఆశీస్సులతో ఒక మహాద్భుత ఘట్టం ఆవిష్కృతం కాబోతోంది.చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో,ముప్పై వేల మంది భక్తులు ఒకే చోట చేరి ,ఏక కంఠంతో నూట రెండు శ్లోకాలతో అమ్మవారి పారాయణం చేయనున్న ఆ అపురూప దృశ్యం.అక్షరాలా ఒక ప్రపంచ రికార్డు.అదే త్వరలో జరగనున్న శ్రీ వాసవీ మహాశక్తి మహోత్సవం.ఈ చారిత్రాత్మక ఆధ్యాత్మిక, సాంస్కృతిక,సామాజిక మహాక్రతువుకు ఘనంగా నాంది పలుకుతూ తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్,ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహత్తర కార్యక్రమమే ఈ వాసవీ పారాయణం కర్టెన్ రైజర్ వేడుక. ఈ పవిత్రమైన కార్యక్రమం మార్చి 12వ తేదీన, సాయంత్రం 6 గంటల నుండి హైదరాబాద్, బంజారాహిల్స్ లోని ప్రతిష్టాత్మక పార్క్ హయత్ హోటల్ వేదికగా అత్యంత వైభవంగా జరగనుంది. ఈ దివ్య వేడుకకు తెలంగాణ రాష్ట్ర గౌరవ మంత్రులు పొన్నం ప్రభాకర్,వాకిటి శ్రీహరి,జూపల్లి కృష్ణారావు,సీతక్క ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నారు. వారితో పాటు శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ,ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, ఉన్నతాధికారులు హరిచందన దాసరి,ప్రియాంక హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కానున్నారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాత గుప్తా ఇతర ప్రముఖుల నేతృత్వంలో ఈ వేడుక కన్నుల పండువగా జరగనుంది.రండి ఆధ్యాత్మిక చైతన్యాన్ని రగిలించే ఈ కర్టెన్ రైజర్ వేడుకలో భాగస్వాములవుదాం.రాబోయే ప్రపంచ రికార్డు పారాయణ మహోత్సవానికి జయజయధ్వానాలతో స్వాగతం పలుకుదాం.శ్రీ వాసవీ మాత కరుణా కటాక్షాలను పొందుదాం. జై వాసవీ మాత.



## ప్రజాపాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రజా ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ అంకిత్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మార్చి 11(ప్రజాక్షేత్రం):**



ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రేపు నిర్వహించు సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులు, చైర్మన్‌లు, వైస్ చైర్మన్‌లకు నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రజలకు చేరవేయడంలో ప్రజా ప్రతినిధుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు . నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు సహా ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహన ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. అందువల్ల ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రజలకు లబ్ధి చేకూర్చే వివిధ పథకాలు, వాటి అమలు విధానం, లబ్ధిదారులు వాటిని ఎలా పొందగలరు వంటి అంశాలపై సమగ్రంగా వివరించాలని అధికారులను ఆదేశించారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రజా ప్రతినిధుల పాత్రపై స్పష్టమైన అవగాహన కల్పించడంతో పాటు 99 రోజుల ప్రజాపాలన కార్యాచరణ ప్రణాళికపై కూడా పూర్తి వివరాలు తెలియజేయాలని సూచించారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అమలు చేస్తున్న 10 ప్రధాన అంశాలు, వాటి ప్రాధాన్యతను ప్రజా ప్రతినిధులకు వివరించాలని తెలిపారు. మహిళలు, పిల్లల సంరక్షణకు సంబంధించిన చట్టాలు, హెల్ప్‌లైన్ నంబర్లు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి, ఉచిత విద్యుత్ సదుపాయం ,మహాలక్ష్మి పథకం,అలాగే విద్య, వైద్య శాఖల ద్వారా అమలు చేస్తున్న నూతన విధానాలపై అవగాహన కల్పించాలని చెప్పారు. గ్రామాల వారీగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ఎంతమంది లబ్ధిదారులు ప్రయోజనం పొందుతున్నారో సంబంధిత వివరాలు కూడా అందించాలని సూచించారు. శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమానికి తగిన సౌండ్ సిస్టమ్, ఎల్ఈడి స్క్రీన్‌లు, భోజనం, అల్పాహారం, స్నాక్స్ తదితర ఏర్పాట్లు సమర్థవంతంగా ఉండేలా చూడాలని చెప్పారు. వైద్య శాఖ ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని, కార్యక్రమానికి హాజరయ్యే ప్రజా ప్రతినిధుల కోసం ప్రత్యేక రిజిస్ట్రేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి వారికి ఐడి కార్డులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.



## పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కేఎల్ఆర్ ని కోరిన ప్రభాకర్ రెడ్డి

- **మాజీ ఉప సర్పంచ్ గంగుల ప్రభాకర్ రెడ్డి**
- **జిల్లా మైనారిటీ జనరల్ సెక్రటరీ యండి అఫ్జల్ బేగ్**

**మహేశ్వరం, మార్చి 11(ప్రజాక్షేత్రం):**

మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ని నేదునూరు గ్రామస్తులు,వార్డ్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా గ్రామం లో 15 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎల్ 3 లో ఉండి ఇబ్బంది అవుతుందని కావున వారిని ఎల్ 1 లోకి మర్చి లబ్ధిదారులకు బిల్లులు వచ్చే విదంగా చేయాలనీ కోరడం జరిగింది. అలాగే నేదునూరు అనుబంధ గ్రామం మాన్య గూడలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మరియు సీసీ రోడ్లకు నిధులు మంజూరు చేయయవలసింది గా కోరగా దానికి గాను కె ఎల్ ఆర్ హౌసింగ్ ఎండీ గౌతమ్ తో మాట్లాడి సమస్యను త్వరలో నే పారిష్కారం అయ్యేవిదంగా చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అదే విదంగా గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లకు నిధులు ఇచ్చి గ్రామభివృద్ధికి సహకరిస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ గంగుల ప్రభాకర్ రెడ్డి, జిల్లా మైనారిటీ జనరల్ సెక్రటరీ యండి అఫ్జల్ బేగ్, వార్డు సభ్యులు వరికుప్పల బాబు,గ్రామ అధ్యక్షులు బొర్ర సురేష్, సీనియర్ నాయకులు అంకగల్ల దర్శన్, వరికుప్పల బాబు, కె మహేష్, అంకగల్ల శ్రీను, బొందల పాండు, నాగని శ్రీరాములు,కె ప్రకాష్, బొర్రశివ, అంకగల్ల నర్సింహా, అంకగల్లరాజు, తదితరులు పాల్గొన్నారు.



## సీతారాంపూర్ గ్రామాన్ని శుభ్రంగా ఉంచుదాం.

- **గ్రామ సర్పంచ్ పావని చెన్నయ్య వెల్లడి**

**రంగారెడ్డి ప్రతినిధి, మార్చి 11(ప్రజాక్షేత్రం):**

రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలో ని సీతారాంపూర్ గ్రామంలో బుధవారం గ్రామంలో 99 రోజుల ప్రణాళిక లో భాగంగా ఆరవ రోజున గ్రామంలో ఉన్న నర్సరీలో మొక్కలకు ఎటువంటి రోగాల బారిన పడకుండా మందులను పిచికారి చేశారు, అదేవిధంగా గ్రామంలో తడి పొడి చెత్తను వేరు చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీతారాంపూర్ గ్రామ సర్పంచ్ పావని చెన్నయ్య, ఉప సర్పంచ్ మరియు గ్రామ కార్యదర్శి మల్లేష్ గౌడ్ ఆంజనేయులు గ్రామ ప్రజలు, మహిళలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తాళ్లపల్లి లో త్రాగునీటి క్లోరినేషన్ శుభ్రత

**రంగారెడ్డి ప్రతినిధి, మార్చి 11(ప్రజాక్షేత్రం):**

రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామంలో బుధవారం ప్రజాపాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా, గ్రామ సర్పంచ్ కందికంటి స్వాతి మాణిక్యం గౌడ్, ఉప సర్పంచ్ అక్కమ్మొళ్లఅంజయ్య, మరియు గ్రామ వార్డు సభ్యుల ఆధ్వర్యంలో షెడ్యూల్ ప్రకారం ఓహెచ్ఎస్ఆర్ ను శుభ్రం చేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ కందికంటి స్వాతి మాణిక్యం గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు, ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## తలకొండ పల్లి ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన జానకిరామ్ రెడ్డి

**రంగారెడ్డి, మార్చి 11(ప్రజాక్షేత్రం):**




తలకొండపల్లి పోలీస్ స్టేషన్ మొట్టమొదటి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా వి. జానకి రామ్ రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు.అనంతరం మీడియా ద్వారా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో రాజీ లేకుండా పనిచేస్తామన్నారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా పోలీసులకు తెలియజేయవచ్చని సూచించారు. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆసాంఘిక కార్యక్రమాలు, పేకాట, గుట్కా, గంజాయి, అక్రమ బెల్ట్ షాపులు పై ఉక్కుపాదం మోపనున్నట్లు తెలిపారు. దీనికి ప్రజలు సహకరించాలని కోరారు.

# చెరువుల సుందరీకరణను పట్టించుకోని రేవంత్ సర్కార్

- **హైడ్రా చేపట్టిన చెరువులు మాత్రమే కాదు అన్ని చెరువులను కూడా సుందరీకరణ చేయాలి**
- **మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

**మహేశ్వరం, మార్చి 11(ప్రజాక్షేత్రం):**

మహేశ్వరం నియోజకవర్గంలోని జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న మంత్రాల చెరువును మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా వచ్చిన తర్వాత చెరువుల సుందరీకరణ బాగుందని చెప్పడం మంచిదేనని, అయితే మిగతా చెరువులను కూడా అదే విధంగా సుందరీకరణ చేయాలని అన్నారు. కేసీఆర్ హయాంలో వందలాది చెరువులు సుందరీకరణ చేసినప్పటికీ ప్రస్తుతం వాటికి సరైన నిర్వహణ లేక చెరువుల్లో గడ్డి, గుర్రపు డెక్కన్ పెరిగి శానిటేషన్ సరిగా లేక అస్తవ్యస్తంగా మారి ప్రతిరోజు వందలాది మంది వాకర్స్ రావడం జరుగుతుందని దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా మంత్రాల చెరువు వద్ద వాకరస్‌తో మాట్లాడి ఒకప్పుడు ఎట్లున్న చెరువు ఎట్లయిపోయింది అని ఆవేదన వ్యక్తం చేస్తూ వారి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే కోట్ల రూపాయలు ఖర్చు చేసి అభివృద్ధి పనులు చేసినప్పటికీ గడిచిన రెండు సంవత్సరాలుగా సరైన నిర్వహణ లేకపోవడం వల్ల ఓపెన్ జిమ్ పరికరాలు పాడైపోతున్నాయని, చిల్డ్రన్స్ పార్క్ వంటి సదుపాయాలను కూడా మున్సిపల్ సిబ్బంది పట్టించుకోకుండా శానిటేషన్ లేక అస్తవ్యస్తంగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువు పరిసరాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి అధికారులు స్పందించి ముఖ్యంగా మంత్రాల చెరువులో ఉన్న గుర్రపు డెక్కన్ తొలగించి చెరువును శుభ్రపరచాలని, అలాగే ఓపెన్ జిమ్, చిల్డ్రన్స్ పార్క్ ప్రాంతాల్లో శానిటేషన్ చర్యలు చేపట్టి ఫాగింగ్ నిర్వహించి అధికంగా ఉన్న దోమల బెడదను తగ్గించాలని డిమాండ్ చేశారు. చెరువు నిర్వహణ బాధ్యతను శాశ్వతంగా ఒక సంస్థ లేదా బాధ్యత గల వ్యక్తికి అప్పగించాలని సూచించారు. అంతేకాకుండా



మిగిలిన అభివృద్ధి పనులు నాసిరకంగా జరుగుతున్నాయని, నాణ్యత పాటించకుండా పనులు చేపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ, నాణ్యమైన పనులు నిర్వహించి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని, అంతేకాకుండా టాయిలెట్ల నిర్మాణం, పోలీస్ అవుట్ పోస్ట్ వంటి వాటికి స్థలాన్ని చూపించడం జరిగింది అటు పనులు కూడా త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని ముఖ్యంగా జోనల్ కమిషనర్ స్పందించాలని సబితా ఇంద్రారెడ్డి గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ, సానిటేషన్ సిబ్బంది, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మీర్పేట్ -జిల్లెలగూడ ప్రాంత వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలతో సమన్వయం...ప్రగతి కోసం పరుగులు.

- **ముమ్మరంగా ప్రగతి ప్రణాళిక పనులు.**
- **పోమాల్ పల్లిలో పండుగ వాతావరణం.**
- **ఉత్సహంగా పాల్గొన్న ప్రజలు..**
- **పాలకవర్గంతో కలిసి ముందుకు సాగుతున్న యువ మహిళా సర్పంచ్ బుర్రి స్వప్న భూపాల్ రెడ్డి.**

**రంగారెడ్డి, మార్చి 11(ప్రజాక్షేత్రం):**

ప్రజలతో కలసి ప్రజల కోసం ప్రగతి పనులలో భాగస్వామ్యం అయ్యి అభివృద్ధి చేసుకోవడం అంటే ఇదేనా అనిపించకమానదదు పోమాల్ పల్లి గ్రామంలో ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక, 99రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా కేశంపేట మండలంలోని పోమాల్ పల్లి గ్రామంలో యువ మహిళా సర్పంచ్ బుర్రి స్వప్న, ఉప సర్పంచ్ భూపాల్ రెడ్డి లు తన పాలకవర్గంతో, గ్రామ పంచాయతీ కార్యదర్శి ధనుంజయ్,ఉపాధి హామీ పథకం ఫిల్డ్ అసిస్టెంట్ మీసాల సుజాత జగన్ లతో కలిసి 8వ వార్డులో పనులను ప్రారంభించారు. ఇందులో భాగంగా మిషన్ భగీరథ నీటి ట్యాంక్ వద్ద అపరిశుభ్రంగా ఉన్న చెత్తను తొలగించి శుభ్రం చేయడం జరిగింది.

**ఉపాధికి ఊరంతా పండగలా..**

ప్రజాపాలన,ప్రగతి ప్రణాళిక,,99రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా బుధవారం గ్రామ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మీసాల సుజాత జగన్ లతో సర్పంచ్ బుర్రి స్వప్న,ఉప సర్పంచ్ భూపాల్ రెడ్డి సిబ్బందితో కలసి నిదురం మల్లేష్ యాదవ్ పొలంలో ఉపాధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులు, మహిళలు, సిబ్బంది ఒక పండుగలా చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా యువ మహిళా సర్పంచ్ బుర్రి స్వప్న భూపాల్ రెడ్డి మాట్లాడుతూ మన కోసం మనం గ్రామం కోసం మనమంత కలసి పనులు చేసుకుంటేనే గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా చేసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు.తద్వారా గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుకోవడానికి నాంది అవుతుందని అన్నారు. ప్రతి ఒక్క మహిళ యువకులు ప్రతి కార్యక్రమాల్లో పాల్గొని వార్డుల నుంచి గ్రామాన్ని మరింత అభివృద్ధి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు అనుమగల రాములమ్మ బాలయ్య, నిదరం వరలక్ష్మి రోశయ్య యాదవ్, దాసరి యాదమ్మ నరసింహ, మంగళగిరి రాఘువేందర్, నిదురం జంగయ్య యాదవ్, చాకలి అనిత కృష్ణయ్య,నాయకులు బుర్రి అంతిరెడ్డి,గ్రామ పంచాయతీ వాటర్ మెన్ చాకలి వెంకటయ్య, పారిశుధ్య కార్మికులు, సిబ్బంది, మహిళా సంఘాల నాయకులు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## జర్నలిస్టులకూ ప్రభుత్వ ఉద్యోగుల హెల్త్ స్కీం!

- **సీఎం తో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకుంటాం**
- **టి డబ్ల్యూ జె ఎఫ్ నాయకులతో వైద్య ఆరోగ్యశాఖమంత్రి దామోదర రాజనర్సింహ**

**హైదరాబాద్ మార్చి 11(ప్రజాక్షేత్రం):**

ప్రభుత్వ ఉద్యోగులకు అమలుచేస్తున్న ఆరోగ్య పథకాన్ని జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకూ వర్తింపజేసే అంశంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. జర్నలిస్టులకు ఆరోగ్య భద్రత అంశం ప్రభుత్వం దృష్టిలో ఉందన్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం అమలు చేస్తున్న హెల్త్ స్కీం ను జర్నలిస్టులు, వారి కుటుంబాలకు అమలు చేయాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టి డబ్ల్యూ జే ఎఫ్) బృందం



బుధవారం మినిస్టర్స్ క్వార్టర్స్ లో మంత్రి దామోదర్ రాజనర్సింహ ను కలిసి వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా మంత్రి స్పందిస్తూ, జర్నలిస్టుల అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రితో చర్చించి హెల్త్ పాలసీపై నిర్ణయం తీసుకుంటామన్నారు. మంత్రిని కలిసినవారిలో టి డబ్ల్యూ జె ఎఫ్ ఉపాధ్యక్షులు బి.రాజశేఖర్, గుడిగ రఘు, కార్యదర్శులు ఈ.చంద్ర శేఖర్, బి జగదీశ్వర్ ఉన్నారు.

## ప్రజా పాలనా - ప్రగతి ప్రణాళిక.

- **సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న 99 రోజుల ప్రణాళిక పనులు.**

**ఫరూక్ నగర్ మార్చి 11(ప్రజాక్షేత్రం):**

ఫరూక్ నగర్ మండలం,గిరాయ గుట్ట తండా గ్రామ పంచాయతీ లో 99 రోజుల ప్రణాళిక లో భాగముగా అన్ని వార్డులలో పరిసరాలను శుభ్రపరుస్తూ రెండు తండాలో నీ మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులను శుభ్రపరచడం జరిగినది అలాగే తండల లో దోమల నివారణ మందు పిచికారి చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్ కార్యదర్శి మల్లేష్, ప్రత్యేక అధికారి. సి సి రామచంద్రయ్యా వార్డు సభ్యులు రాణి పాండు, మౌనిక రమేష్, సరిత కిషన్, సీనియర్ నాయకులు శ్రీను గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.




# 30 వేల మందితో వాసవీ పారాయణం.. ప్రపంచ రికార్డు లక్ష్యం

- **మార్చి 12న హైదరాబాద్‌లో కర్టెన్ రైజర్ కార్యక్రమం**

**హైదరాబాద్, మార్చి 11(ప్రజాక్షేత్రం):**

జగన్మాత శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి ఆశీస్సులతో నిర్వహించనున్న శ్రీ వాసవీ మహాశక్తి మహోత్సవానికి నాంది పలికే కార్యక్రమంగా "వాసవీ పారాయణం - కర్టెన్ రైజర్" వేడుకను ఘనంగా నిర్వహించనున్నారు. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్, ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. మార్చి 12న సాయంత్రం 6 గంటలకు హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ ప్రాంతంలో ఉన్న పార్క్ హయత్ హోటల్‌లో ఈ వేడుక వైభవంగా జరగనుంది. త్వరలో నిర్వహించనున్న వాసవీ పారాయణ



మహోత్సవంలో ముప్పై వేల మంది భక్తులు ఒకే చోట చేరి నూట రెండు శ్లోకాలతో అమ్మవారి పారాయణం చేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రపంచ రికార్డు స్థాయిలో నిర్వహించాలనే లక్ష్యంతో ఏర్పాట్లు చేస్తున్నారు.



ఈ వేడుకకు తెలంగాణ రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, సీతక్క ముఖ్య అతిథులుగా హాజరవుతారు. అలాగే ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, ఉన్నతాధికారులు హరిచందన దాసరి, ప్రియాంక తదితరులు పాల్గొననున్నారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కల్వ సుజాత గుప్తా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# మహిళలు అన్నిరంగాలలో రాణిస్తేనే సమాజం మరింత అభివృద్ధి

- **మున్నూరు కాపు మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం.**

**వనపర్తి,మార్చి 11(ప్రజాక్షేత్రం):**



మహిళలు ఇంటి బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ తమకు నచ్చిన రంగాల్లో ముందుకు సాగాలని మున్నూరు కాపు మహిళా సంఘం నాయకులు పిలుపునిచ్చారు. కుటుంబ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, వారు విద్య, ఉద్యోగాలు, వ్యాపారం, రాజకీయాలు వంటి అన్ని రంగాల్లో ముందుకు సాగితేనే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు ఫంక్షన్ హాల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మున్నూరు కాపు మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘానికి సేవలందించిన సీనియర్ మహిళలను శాలువాలు కప్పి పూలమాలలతో సన్మానించారు. సంఘం నాయకులు మాట్లాడుతూ మహిళలు కుటుంబానికి మాత్రమే పరిమితం కాకుండా సమాజ అభివృద్ధిలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఇంటిని చక్కగా నిర్వహిస్తూ పిల్లలకు మంచి విద్యను అందించడంలో మహిళలు ఎంతో శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. అదే సమయంలో తమ ప్రతిభను గుర్తించి తమకు ఆసక్తి ఉన్న రంగాల్లో రాణిస్తే కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా మరింత అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు మహిళా సంఘంలోని సీనియర్ సభ్యులు బండారు వెంకటమ్మ, బండారు మణెమ్మ, బండారు చంద్రకళ, వారాల పార్వతమ్మ,వారాల కమలమ్మ,బండారు వెంకటమ్మ, బండారు యాదమ్మ, బండారు శివమ్మ, బండారు పద్మమ్మ, బండారు ఊర్మిళ, సైకిల్ పద్మమ్మలను ఘనంగా సన్మానించారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్లుగా విజయం సాధించిన బండారు విజయలక్ష్మి, పెద్దమారు ధనలక్ష్మిలను, గణపురం సర్పంచ్ గా ఎన్నికైన ఆగారం పద్మమ్మ లను ప్రత్యేకంగా అభినందించి శాలువాలతో సత్కరించారు. మహిళలు ప్రజాసేవలో ముందుకు రావడం సమాజానికి మంచి సంకేతమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్నూరు కాపు జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలుబండారు లావణ్య, ప్రధాన కార్యదర్శి బండారు సునీత రాణి, పట్టణ అధ్యక్షురాలు బండారు విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి వాలం వసంత, సంఘ సభ్యులు పోతుల శ్రీలత, బండారు మహేశ్వరి. ముందుండి నడిపించారు.కార్యక్రమాన్ని రిటైర్డ్ ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి సమన్వయ పరిచారు.నీటిపారుదల శాఖ ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ వెంకటరమణ దేవి, జిల్లా కస్తూరిబా గాంధీ స్కూల్స్ సమన్వయ కురాలు శుభలక్ష్మి ప్రత్యేకంగా పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో మున్నూరు కాపు మహిళా సంఘం సభ్యులు పాల్గొని మహిళా దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు. మహిళల ఐక్యత, సామాజిక చైతన్యానికి ఈ కార్యక్రమం వేదికగా నిలిచింది.

## సోయం తిరుపతమ్మ పార్థివదేహానికి నివాళులు అర్పించిన రేగా కాంతారావు.

**భద్రాద్రి కొత్తగూడెం మార్చి 11(ప్రజాక్షేత్రం)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,:అశ్వాపురం మండలం, వెంకటాపురం గ్రామంలో బుధవారం మాజీ సర్పంచ్ మడకం సాదువాళ్ల అమ్మమ్మ సోయం తిరుపతమ్మ(78) అనారోగ్యంతో మృతి చెందారని తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి తిరుపతమ్మ పార్థివదేహానికి పూలమాలవేసి, నివాళులు అర్పించి, వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్,మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, మండల యువజన అధ్యక్షుడు గద్దల రామకృష్ణ,బొర్రా శీను,పర్షిక సూరిబాబు,మహేష్,లక్ష్మణ్,వర్ష శివ,పాయం కామరాజు, నరేంద్రబాబు,పవన్ కుమార్, భాను,దీపక్ తదితరులు పాల్గొన్నారు.



## నీలం థియేటర్ ఆధ్వర్యంలో ఏది మార్పు నాటిక

**వలిగొండ మార్చి 10(ప్రజాక్షేత్రం):**

నీలం థియేటర్ మరియు తెలంగాణ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో దుప్పల్లి గ్రామంలో నాటిక ప్రదర్శించారు.ఈ నాటిక రచయిత దర్శకుడు నీలం నరేష్ మాట్లాడుతూ ఎఫ్ డి సి పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు మరియు గ్రామ ప్రజలకు మొబైల్ ఫోన్ ద్వారా జరిగేటువంటి అనర్థాలు, మరియు ఉపయోగాలు ఏమిటి అని పిల్లలు గ్రామంలో ఉన్నటువంటి ప్రజలందరికీ తల్లిదండ్రులు పిల్లలకు ఫోన్లు ఇవ్వడం ద్వారా పిల్లలు ఫోన్లు చూడడం ద్వారా ఎలాంటి సమస్యలు వస్తున్నాయని నాటిక రూపంలో అద్భుతంగా ప్రదర్శించారు.ఈ నాటికలో నటించినటువంటి,జయేష్, పునీత్ చక్రవర్తి,జై,మోక్షిత్, గాయత్రి,మణిదీప్,శ్రీ శాంత్,శివ సాయి,చినుకు,ప్రజ్ఞున్న,మనుశ్రీ రిత్విక్,హరిచంద్ర ప్రసాద్,ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు,వార్డు సభ్యులు, కన్నబోయిన పృథ్వీరాజ్, మామిడికాయల నరసింహ,చిరా బోయిన చంద్రకళ,అరూరి యాదయ్య వట్టిపల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్



- **విద్యార్థుల కళలకు వెబ్‌సైట్‌లో గుర్తింపు – కలెక్టర్ మను చౌదరి**

**ఘట్కేసర్,మార్చి 11(ప్రజాక్షేత్రం):**

విద్యార్థుల్లో ఉన్న కళలు మరుగున పడకుండా సరైన గుర్తింపు పొందేలా ప్రత్యేక వెబ్‌సైట్‌ను రూపొందించి అందులో వారి ప్రతిభను అప్‌లోడ్ చేయాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి సూచించారు. బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఘట్కేసర్ మండలంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఫైన్ ఆర్ట్స్ స్కూల్‌ను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం సమయానికి పౌష్టికాహారం అందుతున్నదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో బోధన పరిస్థితులు, సదుపాయాలపై కూడా విచారించారు. కూచిపూడి, గిటార్, కీబోర్డ్, పెయింటింగ్ వంటి విభాగాలను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థుల సంఖ్య, సర్టిఫికెట్ కోర్సుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు వేసిన పెయింటింగ్స్‌ను పరిశీలించి, ప్రత్యేక వెబ్‌సైట్ సృష్టించి అందులో వాటిని ఉంచితే ఆసక్తి గలవారు ఆర్డర్లు ఇవ్వగలరని చెప్పారు. సంగీత వాయిద్యాలు నేర్చుకున్న విద్యార్థులను ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనేలా చూడాలని సూచించారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తూ వారికి ఉన్న ఇబ్బందులు అడిగారు. ఈ సందర్భంగా విద్యార్థినులు పుట్‌బాల్, చెస్, వాలీబాల్ వంటి ఆట సామగ్రి, అలాగే ఆర్ట్స్‌కు అవసరమైన పరికరాలు ఇవ్వాలని కోరారు. అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ అవసరమైన సదుపాయాలు అందిస్తానన్నారు. స్కూల్ యాజమాన్యం అవసరమైన వాటిపై ప్రతిపాదనలు పంపాలని సూచించారు. అనంతరం స్టోర్‌రూం పరిశీలించిన కలెక్టర్, వంటసామగ్రి ఎక్స్‌పైరీ తేదీలను తనిఖీ చేస్తూ గడువు లోపే వాటిని వినియోగించాలని, నాణ్యమైన వస్తువులనే ఉపయోగించాలని ఆదేశించారు.



## భద్రాద్రి యువ T-10 టోర్నమెంట్‌కు ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మద్దతు

**భద్రాద్రి కొత్తగూడెం మార్చి 11(ప్రజాక్షేత్రం):**

భద్రాచలం సమీపంలోని మేడువాయి గ్రామంలోని డా. పాల్-రాజ్ ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్లో భద్రాద్రి యువ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భద్రాద్రి యువ T10 మెగా ఆక్షన్ క్రికెట్ టోర్నమెంట్ నాల్గవ రోజు కూడా ఉత్సాహభరితంగా కొనసాగింది.భద్రాద్రి ప్రాంతానికి చెందిన యువ క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ ప్రేక్షకులకు ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లను అందించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు టోర్నమెంట్‌కు విచ్చేసి మ్యాచ్‌లను వీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐపీఎల్ తరహాలో క్రీడాకారులను వేలంపాట ద్వారా ఎంపిక చేసి టోర్నమెంట్ నిర్వహించడం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఒక వినూత్న ఆలోచన అని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల యువతకు తమ ప్రతిభను చూపించుకునే వేదికను కల్పించిన నిర్వాహకులను ఆయన అభినందించారు. క్రీడల అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటానని, అవసరమైన సహాయం అందించేందుకు ముందుంటానని తెలిపారు. ఈ నెల 18న జరిగే ఫైనల్ మ్యాచ్‌ను స్వయంగా వీక్షించి క్రీడాకారులను ప్రోత్సహిస్తానని ఆయన వెల్లడించారు. అలాగే ముఖ్య అతిథిగా హాజరైన నందిని రెసిడెన్సీ అధినేత శ్రీ నక్కా ప్రసాద్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని యువ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడానికి ఇటువంటి టోర్నమెంట్లు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. క్రీడలు యువతలో ఆరోగ్యకరమైన పోటీ భావన, క్రమశిక్షణ మరియు నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొంటూ క్రీడాకారులకు తన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎండీ నవాబ్, యంగ్ బాయ్స్ యూత్ క్లబ్ నాయకులు మల్లెల లోకేష సాక్షి విలేఖరి ప్రేమ్ నాగేశ్వరరావు హాజరై క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు కుంజా సంతోష్, పందా అమృతరావు (అంబు), తాళ్ళ నాగరాజు,తాళ్ళ రమేష్, శీలం నాగరాజు ,నాగార్జున,గోపి, సుమన్,భార్గవ్,శ్యామ్,మున్నా భాయ్,ప్రశాంత్,శాంత కుమార్, రవి,చింటు తదితరులు పాల్గొన్నారు.




## ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం

**వలిగొండ మార్చి 11(ప్రజాక్షేత్రం):**

మార్చి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక" కార్యక్రమం లో భాగంగా మార్చి 6వ తేదీ నుండి మార్చి 15వ తేదీ వరకు గల కార్యక్రమంలో భాగంగా నేడు స్థానిక భువనగిరి చెరువు కట్ట వద్ద గల 14 ఎకరాల ఎస్ ఎల్ ఎన్ ఎస్ అర్బన్ పార్క్ ఓపెన్ స్పేస్ లో అమృత్ మిత్ర Women for Trees కార్యక్రమంలో భాగంగా గౌరవ చైర్ ఈ పర్సన్ శ్రీమతి తంగళ్లపల్లి శ్రీవాణి రవి కుమార్ మొక్కలు నాటడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ ఇట్టి అమృత స్కీం లో ప్రతి ఒక్క మహిళా పాల్గొని తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటాలని పిలుపునివ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో 22వ వార్డు కౌన్సిలర్ శ్రీ జాలిగం విగ్నేష్ టి.ఎం.సి శ్రీమతి శ్యామల CO శ్రీమతి సువర్ణ మహిళలు తదితరులు పాల్గొన్నారు.




## భర్త హత్య కేసులో భార్యతో పాటు ప్రియుడికి జీవిత ఖైదు

**కీసర,మార్చి 11(ప్రజాక్షేత్రం):**

భర్తను హత్య చేసిన కేసులో భార్యతో పాటు ఆమె ప్రియుడికి కోర్టు జీవిత ఖైదు విధించింది. మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలోని కీసర పోలీస్ స్టేషన్‌లో నమోదైన 2019 హత్య కేసులో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కుషాయిగూడ ప్రిన్సిపల్ జిల్లా & సెషన్స్ కోర్టు మంగళవారం తీర్పు వెలువరించింది. ఈ కేసులో నిందితులైన బెరా రేణుక (37), దేవగాడ కిషోర్ (30)లను కోర్టు దోషులుగా నిర్ధారించి జీవిత ఖైదుతో పాటు ఒక్కొక్కరికి రూ.1000 చొప్పున జరిమానా విధించింది. వీరు కీసర మండలం అహ్మద్‌గూడలోని ఆర్జీకే కాలనీకి చెందినవారు. పోలీసుల వివరాల ప్రకారం 2019 మార్చి 13 రాత్రి రేణుక తన అక్రమ సంబంధాన్ని కొనసాగించేందుకు ప్రియుడు కిషోర్ సహాయంతో భర్త బెరా వసంత్‌ను మద్యం తాగించి చేతులు, కాళ్లు కట్టి చున్నీతో గొంతు బిగించి హత్య చేశారు. అనంతరం మద్యం సేవించి మృతి చెందినట్లు చూపిస్తూ కేసును తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు. కీసర పోలీసులు సమగ్రంగా దర్యాప్తు చేసి కోర్టులో బలమైన సాక్ష్యాధారాలు సమర్పించడంతో నిందితులు దోషులుగా తేలినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో పనిచేసిన దర్యాప్తు అధికారి, పబ్లిక్ ప్రాసిక్యూటర్, కోర్టు కానిస్టేబుల్‌లను మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ అభినందించారు.





## ఈనెల 12న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై ప్రజాప్రతినిధులకు శిక్షణ.

- **జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ఎ స్పీ**

**ములుగు మార్చి 11(ప్రజాక్షేత్రం):**



ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్ లకు నిర్వహిస్తున్న ఒకరోజు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 12వ తేదీ (గురువారం) ములుగు మండలం ఇంచర్ల లోని ఎం.ఆర్. ఫంక్షన్ హాల్ లో నూతనంగా ఎన్నికైన ములుగు జిల్లాలోని సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లకు జిల్లా స్థాయిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం పై ఒక రోజు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క హాజరవుతున్నారని ఆయన తెలిపారు. కాగా ఈ కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు నిర్వహించబడుతుందని, ఈ శిక్షణ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఇతర అభివృద్ధి పనులు, 99 రోజుల పాటు నిర్దేశిత తేదీలలో షెడ్యూల్ ప్రకారం నిర్వహించే వివిధ కార్యక్రమాలపై వారికి జిల్లా అధికారులు, నిష్ణాతులైన మాస్టర్లచే పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు హాజరై శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటన లో కోరారు.

## అయ్యవారిపేట గ్రామ పంచాయతీలో రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం

**వాజేడు మార్చి 11(ప్రజాక్షేత్రం):**

ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని అయ్యవారిపేట గ్రామ పంచాయతీలో నాలుగు సీసీ రోడ్లు మంజూరు అవ్వడం తో బుధవారం నాడు సర్పంచ్ మడకం బెనిని, ఉప సర్పంచ్ కాళేశ్వరపు సర్వేశ్వరరావు, పంచాయతీ పరిధిలోని సిసి రోడ్డు మంజూరైనటువంటి వీధులలో రోడ్డు పనులను పరిశీలించి,రోడ్డు మరమ్మత్తులు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.



Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R Publications, A-20,Vambay Colony, Upparpally, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500048. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor: KPRAVEEN KUMAR. Phone number 9177920459, email id: prajakshetram1@gmail.com, https://prajakshetram.in, PRGI NO. TGTEL/26/A2094